నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం నవంబర్ 25. 2024 www.navatelangana.com

బీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన అంతటి నర్సింహ

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మిర్యాల బీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ ,కార్యదర్శి చిరుగుని శ్రీశైలంయాదవ్, పాలసంఘం చైర్మన్ మారగోని యాదయ్య, కాంగ్రెస్ నాయకులు ఏనుగు మాధవిసుధాకర్‌రెడ్డి,ఏనుగు పద్మారెడ్డి, అంతటి శోభారాజు, పగిళ్లయాదయ్య, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్ ఖాజా పాషా, మెడగొని సత్తయ్య, గోలిశంకరయ్య, ముడుపుయాదిరెడ్డి, మంకాల నరేందర్, చింతకిందివెంకటేష్, కొరగోని చెన్నయ్య, దొండ యాదయ్య చిరుగోని శ్రీశైలం, చెరుకు శ్రీకాంత్, ఆకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 4 లోపు ఏటీసీ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐటిఐ ఆవరణలో నిర్మిస్తున్న బాలుర అడ్వాన్స్ ట్రైనింగ్‌కేంద్రాన్ని డిసెంబరు 4 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె ఏటీసీ నిర్మాణాన్ని పరిశీలించారు. టాటా కన్సల్టెన్సీ తో బాలురు, బాలికల ఏటీసీ కేంద్రాల నిర్మాణాలను చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా డిసెంబర్ 4లోగా బాలుర స్కిల్ సెంటర్‌ను పూర్తి చేయాలని, డిసెంబర్5నఈ సెంటర్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ నల్గొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ ,ఇంజనీరింగ్ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

పండుగలా యూటీఎఫ్ 6వ మహాసభలు





- జాతీయ జెండా, యూటీఎఫ్, ఎస్టీఎఫ్ఐ జెండాల ఆవిష్కరణ
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య
- అమరవీరుల చిత్రపటాలకు స్థూపాలకు నివాళులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధ్యాయ హక్కులు, బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యంగా ప్రభుత్వ రంగ విద్యను కాపాడుకోవడమే ధ్యేయంగా పరిరక్షణగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా ఆరవ మహాసభలు నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ గార్డెన్స్‌లో అమరజీవి బలరాం వేదిక, ఎల్లందుల బిక్షం ప్రాంగణంలో ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను సీనియర్ నాయకులు ఏపాల సురేందర్ రెడ్డి, ఎస్టిఎఫ్ఐ జెండాను కుకుడాల గోవర్ధన్ యుటిఎఫ్ జెండాను రాధారపు బిక్షపతి, ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి, అమరుల చిత్రపటాలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య నివాళు లర్పించారు. నార్కట్‌పల్లి పట్టణంలో యుటిఎఫ్ తోరణాలు, ఫ్లెక్సీలతో



జెండాలతో, ఎరుపుమయంగా మారింది. జిల్లా వ్యాప్తంగా 800 మంది ఉపాధ్యాయులు ఈ మహాసభకు కదం తొక్కారు. ఈ మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు, రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి, ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి హాజరయ్యారు. మహాసభల ప్రారంభానికి స్వాగత ఉపన్యాసాన్ని ఆ సంఘం జిల్లా కోశాధికారి నర్ర శేఖర్ రెడ్డి చేశారు. ఈ మహాసభలో కార్యకలాపాల నివేదికను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమళ్ళ వెంకటేశం, ఆర్థిక నివేదిక జిల్లా కోశాధికారి నరా శేఖర్ రెడ్డి, పిడబ్ల్యుఎఫ్ ని వేదికను జిల్లా కన్వీనర్ గేర నరసింహ వాయిస్ ఆఫ్ తెలంగాణ నివేదికను జిల్లా కన్వీనర్ సపా వాత్ భాను ప్రకాష్ సమర్పించారు. ఈ మహాసభల్లో ఆ సంఘం నార్కట్ పల్లి మండల అధ్యక్షులు నరా రవీందర్ రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్ నరేందర్ రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జి అరుణ రాంబాబు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాఫేల్, పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు పి.అంజిరెడ్డి. యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్ సోమయ్య, యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం దామోదర్, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్యాంసుందర్, నలపరాజు వెంకటేశం పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

- పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్ పిలుపు

నవతెలంగాణ-మిర్యాలగూడ



డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సీతారాంపురంలో మహాసభల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత సిపిఎం జిల్లా మహాసభలు మిర్యాలగూడలో జరుగుతున్నాయని తెలిపారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం సాగించే ఎర్రజెండా జిల్లా మహాసభలు విజయవంతం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. డిసెంబర్ 2న ఎన్ఎస్పి క్యాంపులో మహాప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు ప్రతి ఇంటి నుంచి ఒకరు తప్పనిసరిగా రావాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నట్లు తెలిపారు. మూడు, నాలుగు తేదీలలో ప్రతినిధుల సభ బృందావన్ గార్డెన్ లో జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరిచి సంక్షేమ పథకాలు అందరికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భవాండ్ల పాండు, ఆయూబ్, వీరాచారి, గుంటోజు విష్ణు, షరీఫ్ పాల్గొన్నారు.

అలాగే మిర్యాలగూడ పట్టణంలో 34 వార్డులో సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్మికులకు డిసెంబర్ 2న జరిగే బహిరంగ సభను ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేముడాల పరుశురాములు నాయకులు దైద దేవయ్య, తక్కలపల్లి ఏసుబాబు, బంటు రామారావు వజీర్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని పెట్టాలి

- జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసి కలెక్టర్ ఇలా త్రిపాఠి
- వంట మనుషులు కిచెన్ నిబంధనలు పాటించాలి
- డైనింగ్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ఆదివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల వంటగదిని, డైనింగ్ హాల్, పరిసరాలను,ఆటస్థలాన్ని, తరగతి గదులను తనిఖీ చేయడమే కాకుండా విద్యార్థినిలు,వంట వారితో మాట్లాడారు. ముందుగా వంటగదిని తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉన్నది లేనిది పరిశీలించారు. వంట చేసిన అనంతరం వంట పాత్రలను అక్కడే శుభ్రం చేయకుండా, ఇతర ప్రాంతంలో శుభ్రం చేయాలని సూచించారు. వంటగది కిటికీల గుండా పురుగులు, ఈగలు,దోమల వంటివి రాకుండా కిటికీలకు మెస్సులు ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్, మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలల ఆర్‌సీఓ బి.సంధ్యను ఆదేశించారు.

వంట మనుషులు కిచెన్ నిబంధనలు పాటించాలి

వంట మనుషులు వంట చేసేటప్పుడు తప్పనిసరిగా తలకు టోపీ ధరించాలని, అదేవిధంగా చేతులకు గ్లౌజులు ధరించాలని, ఎట్టి పరిస్థితులలో ఆహార పదార్థాలు కలుషితం కాకుండా చూసుకోవాలని, పదార్థాలను వండిన తర్వాత సరైన విధంగా ప్రతి పాత్ర మీద మూతలు మూసి ఉంచాలని చెప్పారు. పురుగులు, దోమలు, ఈగల వంటివి వంట పాత్రల్లో పడకుండా లైట్ల కింద వంట పాత్ర లు ఉంచవద్దని తెలిపారు. ఎప్పటి సరుకులు అప్పుడే తీసుకురావాలని, సరుకులు నిలువ ఉంచవద్దని, దానివల్ల ఆహారం కలుషితం కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ఆహార పదార్థాలు సైతం నిలువ ఉంచకుండా ఎప్పటి వంటలు అప్పుడే వండి విద్యార్థులకు వడ్డించాలన్నారు.

డైనింగ్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు విద్యార్థుల వినతి

విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా భోజనం ఎలా ఉంటుందని? ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం భోజనం పెడుతున్నారా? లేదా అని అడిగారు. ప్రతిరోజు వడ్డించే వంటకాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక వారితోనే కలిసి అల్పాహారాన్ని భుజించారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులతో వారి భవిష్యత్తు లక్ష్యాలను,ఇష్టమైన సబ్జెక్టులు, తదితర అంశాలను అడిగారు. తమకు గతంలో డైనింగ్ టేబుల్స్ వచ్చాయని అయితే స్థలం లేనందువలన వాటిని తిరిగి పంపించడం జరిగిందని, డైనింగ్ టేబుళ్లు కావాలని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా డైనింగ్ టేబుల్ లను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు.ఆటస్థలంలో ఆటలాడుతున్న కొంతమంది విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి ఎలాంటి ఆటలు ఇష్టమో అడిగి తెలుసుకున్నారు. కాగా పాఠశాల నుండి జాతీయస్థాయిలో ఆటలకు ఎంపికైన వారిని వివరాలను ప్రిన్సిపల్ తెలియజేయగా, విద్యార్థులకు పాఠశాలకు సంబంధించి ఏమైనా అవసరాలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకొస్తే మంజూరు చేస్తామని తెలిపారు.ఆమె వెంట ఆర్డీఓ అశోక్‌రెడ్డి, నల్గొండ తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

నాసిరకంగా డబుల్‌రోడ్డు నిర్మాణపనులు

- మట్టికి బదులుగా పలుగురాళ్ళ మట్టి వాడకం
- పర్యవేక్షణ చేయని ఆర్అండ్ బీ అధికారులు

నవతెలంగాణ-నాంపల్లి



ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చు చేసి రోడ్ల అభివృద్ధి కోసం కృషి చేస్తా ఉంటే పనులు కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారు మాత్రం ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం పాటించకుండా డబుల్ రోడ్డు నిర్మాణం పనులు చేస్తూ ఉంటే పనులను పర్యవేక్షించవలసిన ఆర్ అండ్ బి అధికారులు అటువైపు తొంగి కూడా చూడకపోవడంతో రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు సాఫీగా చేసుకుంటున్నారు. నాంపల్లి మండల కేంద్రం నుండి కొండమల్లేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం గత ప్రభుత్వం శంకుస్థాపన చేయగా సాధారణ ఎన్నికల అనంతరం రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొరం మట్టి పోసి చదును చేసి నీటితో తడిపి రోడ్డు గట్టి పడే వరకు రోలర్ తో తొక్కించవలసి ఉంటుంది. కానీ ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా మొరం మట్టి స్థానంలో పెద్ద పెద్ద రాళ్లతో కూడిన పలుగురాయి మట్టిని తెచ్చి రోడ్డుపై పోసి రాళ్ళను తీసివేయకుండా అలాగే ఉంచి కనీసం నీళ్ల కూడా కొట్టకుండా పనులు చేసుకుంటూ పోతున్నారు. అంతేకాకుండా గ్రామాలలో వేసే సిమెంట్ రోడ్లలో ఇసుక వాడకుండా మొత్తం రాతి పౌడర్ ను వాడుతూ సిసి రోడ్లు నిర్మిస్తున్నారు. నిర్మించిన సిసి రోడ్లను క్యూరింగ్ చేయకుండా నామమాత్రంగా అప్పుడప్పుడు తడుపుతున్నారు. నాణ్యత లేకుండా ఇష్టానుసారంగా గుత్తేదారు రోడ్డు నిర్మాణ పనులు చేస్తా ఉంటే సంబంధిత శాఖ ఆర్ అండ్ బి అధికారులు పనులను పర్యవేక్షణ చేయకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తూ నరకయాతన అనుభవించిన వాహనదారులు ప్రభుత్వం ఎట్టకేలకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ఆనందం వ్యక్తం చేశారు. కానీ ఈ రోడ్డు నిర్మాణం పనులను చూస్తూ ఉంటే రోడ్డు ఎన్ని సంవత్సరాలు నిలుస్తుంది, ప్రజల సంతోషం మూడునాళ్ళ ముచ్చటగానే మిగలనుందా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు పని ప్రదేశంలో ఉండి నాణ్యమైన, రోడ్డు నిర్మాణానికి అనువైన మట్టిని తెప్పించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, సిసి రోడ్ల నిర్మాణంలో ఇసుకను ఉపయోగించి, కావాల్సినన్ని రోజులు వాటర్ క్యూరింగ్ చేయించి నాణ్యతగా రోడ్లు నిర్మించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటాం: ఆర్అండ్‌బీ జూనియర్ ఇంజనీర్ వికాస్

రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రాళ్ళ లేకుండా మంచి మట్టిని తెచ్చి పోయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని ఇప్పటికే పైఅధికారులకు తెలియజేయడం జరిగింది. మట్టి శాంపిల్స్‌ను సేకరించి టెస్ట్ కోసం పంపించాము.

మోడీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-హాలియా



మోడీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ అనుమల మండల 8వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 5కోట్ల 80 లక్షల మంది లబ్దిదారులు, రెండు కోట్ల రేషన్ కార్డుల రద్దు అన్యాయమన్నారు. ఆకలి చావుల పెంపుకే ఆధార్ ప్రామాణికం రాజ్యాంగ ఉల్లంఘనే అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య తెలిపారు. ఉపాధి నిధుల తగ్గింపు మరింత పేదరికం పెంచడానికి పెద్దలకు రాయితీలు పేదలకు మొండి చేయి చూపడమే నని. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో, మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలను కొట్టి పెద్దలకు పెట్టే విధానాలను మరింత పెంచిందనీ, ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు జరుపు తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆధార్ ప్రామాణికంగా తీసుకోవద్దని స్వయాన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం బీజేపీ అమలు జరపలేదని, రాజ్యాంగ ఉల్లనకు పాల్పడుతుందని వారు విమర్శించారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి లో 6 కోట్ల మంది ఉపాధి కార్డు లు రద్దు చేశారు.హామీ చట్టం ప్రకారం పని అడిగిన వారికి అందరికీ ఇవ్వాలని చట్టం చెపుతుంటే ఉపాధి నిధులు తగ్గించడం, ఆరు కోట్ల ఉపాధికార్డులు రద్దుచేసి నిధులు తగ్గించేటటువంటి పని బిజెపి ప్రభుత్వం చేస్తుందని, అంటే పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా చేయడమేనని అన్నారు.గత రెండు సంవత్సరాలలోఆహార భద్రత కు కేంద్ర బడ్జెట్ లో నిధులు భారీ మొత్తంలో తగ్గిస్తున్నారు.2.70 లక్షల కోట్ల నుండి 2 లక్ష కోట్లకు అంటే 70 వేల కోట్లు ఇపుడు ఆహార భద్రత కు ఈ సంవత్సరం బడ్జెట్ కోత విధించారని వారు అన్నారు. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు తెలియజేస్తూ ఫుడ్ కూపన్స్ పేరుతో నగదు బదిలీ తీసుకురావడానికి యోచిస్తున్నట్లుగా వారు తెలిపారు. అంటే సంక్షేమ పథకాలకు కోత పెట్టడానికి ఇది తొలిమెట్టు అని వారు అన్నారు. 86 కోట్ల మంది లబ్దిదారులను, 25కోట్ల రేషన్ కార్డులు 5.50 లక్ష రేషన్ షాపులు ఉన్నవి. ఈ కోతలు విధించి పేదలకు అన్యాయం చేసేటటువంటి విధానాలను వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తుందని. అందుకు ఉద్యమాలు పోరాటాలు నిర్వహి స్తామని ఈ విధానాలు కేవలం అదాని, ఇతర కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికే నని అన్నారు. కత్తి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోన్ రెడ్డి నాగిరెడ్డి చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి సత్తయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్ శంకర్ డివిజన్ కార్యదర్శి రమేష్ నాయకులు కారంపూడి ధనమ్మ పొదిళ్ల వెంకన్న ఆవుల రామిరెడ్డి సిహెచ్ అశోక్ రేబేల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చిట్యాల

డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) మహా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రజలను కోరారు.ఆదివారం మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాల విడుదల, ఇంటింటికి సీపీఐ(ఎం) ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పార్టీ నల్లగొండ జిల్లా 21వ మహాసభలు డిసెంబర్ 2,3,4వ తేదీలల్లో మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్నాయన్నారు. మహాసభకు జిల్లాలోని 33 మండలాలు, 8 మున్సిపాలిటీల నుండి ఎంపిక చేసిన ప్రతినిధులు, అతిథులు హాజరవుతున్నారని ఈ సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో మహా ప్రదర్శన, గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నారని, సభకు జిల్లావ్యాప్తంగా వేలాదిగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, సీనియర్ నాయకులు ఎండి జహంగీర్, పెన్నింటి నారాయణరెడ్డి, ఎండి.సోహెల్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లెద్దు భిక్షం గుండెపోటుతో మృతి చెందారు. పట్టణంలోని 16 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ శంకర్ గౌడ్ సోదరుడు కొండ రఘు అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఇరువురి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బచుపల్లి పద్మ సతీష్, శ్రీకాంత్, రాజేష్, నాగయ్య, శంకర్, మురళి, రజిత, సైదులు ఉన్నారు.

నేటి నుండి ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 25 నుండి 27 వరకు ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఉద్దీపన ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని మినీ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ తో కలిపి శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని కంటి చూపు తక్కువ ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్దీపన ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

డిసెంబర్ 2,3,4వతేదీల్లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను మిర్యాలగూడలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు తెలిపారు.ఆదివారం పట్టణంలోని చీమల గడ్డ, రఘురామ థియేటర్ ప్రాంతాలలో ఇంటింటికి సీపీఐ(ఎం) కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడిది సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. ఈనెల 2న మిర్యాలగూడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.3, 4 తేదీలలో మహాసభ జరుగుతుందని,ఈ సభలో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సాకుంట నరసింహ, చెన్నబోయిన నాగమణి, వంటెపాక కృష్ణ, బహు రోజు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాన-చిట్యాల

ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను నకిరేకల్ నియోజకవర్గానికి మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు చిట్యాల పట్టణ కేంద్రం లోని కనకదుర్గా సెంటర్‌లో యువజన కాంగ్రెస్,ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు.నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు రఘుమారెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గలో పేద, బడుగు, బలహీన వర్గాల తల్లిదండ్రుల పిల్లలు ఉన్నత విద్యకు నోచుకోకుండా కూలీలుగా, కార్మికులుగా, లారీ క్లీనర్లుగా పని చేస్తున్న పరిస్థితి వున్న నకిరేకల్ నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ పరిమాణలతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు నిర్ణయం తీసుకున్న ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ,సహకరించిన జిల్లా మంత్రి, నకిరేకల్ కి ఇంటర్నేషనల్ స్కూల్ రావడానికి ఎంతో కృషి చేసిన నకిరేకల్ అభివృద్ధి ప్రధాత వేముల వీరేశంకు నియోజకవర్గ విద్యార్థి, యువజనుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తిరుగుడు రవి, దామనూరి పృథ్వీ, కొసనం అశోక్,దాదె ఉపేందర్‌రెడ్డి, జిల్లా పృథ్వీ, రెముడాల నర్సింహ, సయ్యద్ ఇమ్రాన్,అందె చందు,జక్కలి రాజు,బుల్లెట్ మహేష్, అందె శివ, రూపని అజిత్, బొడిగె లింగస్వామి, ఏటెల్లి నవీన్, నూతి కృష్ణ, కమల్, అమరోజు వెంకన్న, నిసార్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాస వన మహోత్సవం

నవతెలంగాణ-చండూరు

నార్కట్‌పల్లి సమీపంలోని అక్కినేపల్లి సాలగ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద చండూర్ ఆర్యవైశ్య పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమనీ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా భోజన వసతి దాత నెర్మట వాస్తవ్యులు మిట్టపల్లి రాజు ఏర్పాటు చేశారు. చండూరు మండల ఆర్యవైశ్యులు,నల్లగొండ, హైదరాబాద్ ఆర్యవైశ్య ప్రముఖులు ఆదివారం ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్, మండల అధ్యక్షులు తడకమల్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి వెంకన్న, కోశాధికారి దాచేపల్లి సంపత్,పట్టణ అధ్యక్షులు తాడిశెట్టి సంతోష్, కార్యదర్శి వాస రాంబాబు, కోశాధికారి సోమవరపు చంద్రుడు, వాసవి మాత గుడి అధ్యక్షులు తేలుకుంట్ల జానయ్య,వార్డ్ కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, వాసవి మాత గుడి కోశాధికారి బిక్కుమాండ్ల విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

ఫీజుకు డబ్బుల్లేక కూలీ పనులకు గిరిజన బిడ్డ

- చిన్నప్పుడే తల్లిదండ్రులు దూరం.. అయినా కష్టపడి ఉన్నత చదువులు
- దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆర్థిక, సామాజిక స్థిరత్వం సాధించేందుకు చదువే మార్గమని ఆ దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఓ హార్టికల్చర్ కళాశాలలో సీటు వచ్చినా.. ఫీజు చెల్లించేందుకు డబ్బులు లేక నిరుపేద గిరిజన బిడ్డ.. మళ్లీ కూలీ పనులబాట పట్టింది. తన లక్ష్యం చేరుకునేందుకు సాయం చేసే చేతుల కోసం ఎదురుచూస్తోంది. మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండ గ్రామానికి చెందిన నూనావత్ లింగా, శాంతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కూతురు మౌనిక, కల్యాణీలు కాగా మౌనిక మూడేళ్ల వయసులో తల్లి మరణించగా.. నాన్న మరో పెళ్లి చేసుకొని తన దారి తాను చూసుకున్నాడు. అప్పటినుండి అక్క చెల్లెలను వాళ్ళ అమ్మమ్మ బాణావత్ లచ్చి మామయ్య శ్రీను వీళ్ళ ఆలనా పాలనా చూసుకున్నారు. మౌనిక చదువు కోసం నల్గొండ చారుమతి అనాథాశ్రమంలో చేర్చారు. చదువుపై తనకున్న ఆసక్తితో బైపీసీ విభాగంలో 9.9 గ్రేడ్ మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. పసి ప్రాయంలో తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన ఆ యువతీ జీవితంలో ఉన్నతంగా స్థిర పడాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే శ్యామల నాగసేనారెడ్డి ప్రోత్సాహంతో ఈఏపీ సెట్, నీట్ పరీక్షలను రాసింది. దీంతో మహబూబాబాద్ జిల్లా మాల్యాలలోని హార్టికల్చర్ కళాశాలలో కన్వీనర్ కోటాలో సీటు వచ్చింది. అయితే అమ్మమ్మ బాణావత్ లచ్చి, మేనమామ శ్రీను కొంత చదువులకు సాయం చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఫీజు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో తన చదువును కొనసాగించేందుకు అవసరమైన ఫీజు చెల్లింపుకు ఉన్నత చదువుకు వ్యాపార, సామాజిక వేత్తలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది. తనకు డాక్టర్ కావడమే లక్ష్యమన మౌనిక తెలిపింది. డాక్టర్ అయిన తర్వాత తనలాంటి వారికి చేయూతనిస్తానని, పేద ప్రజలకు, గ్రామీణ పేదలకు వైద్య సేవలు అందిస్తానని తెలిపింది.

నేడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాష్ట్ర సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి మరియు నల్గొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు..డిసెంబర్ 23 వ తారీఖున ఢిల్లీలో పార్ల మెంటు ముట్టడి నిర్వహిస్తున్న సందర్భంగా చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని అదేవిధంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీసీలకు బడ్జెట్లో 75000 కోట్ల రూపాయలు ప్రవేశపెట్టాలని డిమాండ్తో జరుగుతున్నటువంటి ఈ సమావేశాన్ని జిల్లా సంక్షేమ సంఘం యువజన సంఘం ఉద్యోగుల సంఘం, మహిళా సంఘాలు ,విద్యార్థి సంఘాలు, కులసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తిరందాసు రామదాసు, బీసీ ఉద్యోగుల బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి చెన్నూరి భరద్వాజ్, సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్, మోదాల శ్రీనివాస్ యాదవ్,వడ్డెబోయిన రామకృష్ణ, తిరుపతయ్యగౌడ్, మంగళపెల్లి శంకరయ్య, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి అల్లి చంద్రయ్య, తాళ్ల భద్రయ్య,గడ్డం దశరథయాదవ్,విద్యార్థి సంఘం నాయకులు మోహన్, తిరుపతయ్య పాల్గొన్నారు.

108 సిబ్బంది సహకారంతో ప్రసవం



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని బొజ్జ తండా గ్రామానికి చెందిన అజ్మీరా రోజాకి ఆదివారం పురిటి నొప్పులు రావడంతో 108 లో కుటుంబ సభ్యులు హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రి కి తరలిస్తుండగా పెదవీడు సమీపంలో నొప్పులు ఎక్కువ కావడంతో 108సిబ్బంది సహాయంతో ఆడబిడ్డకి జన్మనిచ్చింది. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. వారిని హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించమన్నారు.

డిసెంబర్ ఒకటిన మాలల సింహా గర్జన

నవతెలంగాణ-అర్వపల్లి

డిసెంబర్ 1న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకూబ్, తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్, తిరుమలగిరి అధ్యక్షులు గంట సందీప్, నాగారం అధ్యక్షులు పెరమళ్ల జాన్ వెస్లీ మాలమహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్, సాల్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం మండల మాల మహానాడు కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులు పగిడిమర్రి సాల్మన్అధ్యక్షులు పగిడిమర్రి శేఖర్ సంగెం సోమయ్య కార్యదర్శి పగిడిమర్రి శ్రీ రాములుకోశాధికారి రెంటాల కరుణ కుమార్ ప్రధాన కార్యదర్శి మండల ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు గండ మల్ల ఎల్లయ్య, గొల్ల బోయిన అంబేద్కర్, బైరిక నరేష్, పగిడిమర్రి సాయిలు, మహేష్, బిక్షం, గొల్ల బోయిన దేవదానం, పగిడిమర్రి నరసయ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



- జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 29, 30, డిసెంబర్ 1న సూర్యాపేటలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభల సందర్భంగా 29న గాంధీపార్క్‌లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు పోరాటాలు లేనిదే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలనా కొనసాగిస్తాయని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజల అభివృద్ధి ఏజెండా పక్కకు పోయి పెట్టుబడిదారులు దోపిడీదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొని దేశాన్ని దివాలా తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లకముందే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని సంక్షేమానికి సంబంధించిన నిధులు విడుదల కావడం లేదన్నారు. రైతులు పండించిన వరి పత్తి వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులు ఖాతాలో వేయాలని కోరారు. సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు వేగవంతం చేసి పత్తి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, మద్దెల జ్యోతి, మేకన బోయిన సైదమ్మ, చిన్నపంగా నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు కామ్రేడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: సూర్యాపేటలో నవంబర్ 29, 30, డిసెంబర్ 1న జరిగే సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర కోరారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో ఐద్వాపట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నప్పటికీ మహిళలకు రూ. 2500ల పెన్షన్ ఇవ్వకపోగా వంట గ్యాస్ పథకం ఇంతవరకు సరిగా అమలు చేయడం లేదన్నారు. నిత్యవసరాల ధరలు పెరిగి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు త్రివేణి, రమ, నాగమణి, ఝాన్సీ, ప్రియాంక, వెంకటమ్మ రాములమ్మ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ టౌన్..

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నవతెలంగాణ కోదాడరూరల్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గణపవరం గ్రామ పరిది లోని గణపవరం క్రాస్ రోడ్డు నుండి గ్రామంలోకి ఎమ్ ఆర్ ఆర్ నిధులతో సుమారు 50 లక్షల రూపాయలతో రెన్యువల్ బిటి రోడ్డు, అదేవిధంగా గణపవరం గ్రామం నుండి ఎర్రవరం రోడ్డు వరకు సి ఆర్ ఆర్ నిధులు 84 లక్షలతో నూతన బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,మండల పార్టీ అధ్యక్షులు తుమాటీ వరప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి, మాజీ ఎంపీటీసీ హిమబిందు సుమన్ రెడ్డి, అమరనేని వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, దేవాలయ చైర్మన్ లక్ష్మారెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, గంగిరెడ్డి కన్నారెడ్డి, గ్రంధాలయ చైర్మన్ వట్టికుటి వెంకటేశ్వర్లు, లతీఫ్, మధు, బండి చిన్నకోటయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను

నవతెలంగాణ-నేరేడుచర్ల



సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అన్నారు. ఆదివారం పెంచికల్ దిన్నెలోని అరబండి ఓంకార్ భవన్లో జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నవంబర్ 29న సూర్యాపేటలో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఈనెల 30 డిసెంబర్1 తేదీలలో జరిగే ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు పరచాలని, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డ్స్, భూ సంబంధిత సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.ఈ మహాసభల్లో రానున్న మూడు సంవత్సరాల కాలంలో భవిష్యత్ నిర్ణయాలు రూపొందించుకొని ప్రజా క్షేత్రంలో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, మచ్చ సోమయ్య, మామిడి నాగ సైదులు, కట్ట మధుబాబు, చలసాని అప్పారావు, ఆరే వెంకటయ్య, అల్వాల శ్రీధర్, బొప్పని రాణేమ్మ, పాలకూరి రాములమ్మ, పర్షణ బొయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం మండల అధ్యక్షునిగా నర్సయ్య



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన కోమరాజు నరసయ్యను మండల రజక సంఘం కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు నియోజకవర్గ అధ్యక్షుడు కోమరాజు లక్ష్మయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ తెలంగాణ రజక సేవా సంఘం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిందని, రజకులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. అనంతరం నరసయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొమరాజు వెంకటేశ్వర్లు నరేష్ గోపాలం రాములు అంజయ్య మంగళగిరి నాగరాజు సైదులు రామకృష్ణ వెంకన్న బాలకృష్ణ పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ జిల్లా జనరల్ బాడీ సమావేశం

- పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



రేపు (నవంబర్ 26న) స్థానిక బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరగనున్న పార్టీ జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు. ఆదివారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఈనెల 26న జిల్లా స్థాయి సన్నాక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, నెమ్మది బిక్షం, బాషా, ముద్ద మధుసూదన్ రెడ్డి, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- కార్యక్రమానికి హజరైన మున్సిపల్ చైర్‌పర్సన్, ఏసీపీ

నవతెలంగాణ-సూర్యాపేట

1986-87 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక యంఏయం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో గేట్లు లేక ఇబ్బంది పడటం తెలుసుకొని తమ వంతు సహాయంగా పాఠశాలకు గేటు పెట్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, ఏసిపి నాగేశ్వరరావులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే అని పేర్కొన్నారు. పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ 37 ఏండ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంతో ఆనందంగా ఉంటుందని చెప్పారు. 37 సంవత్సరాల క్రితం పదవ తరగతి వరకూ చదివి విడిపోయిన విద్యార్థులు ఆత్మీయ పలకరింపుల మధ్య, ఉద్వేగ భరితంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకుని క్షేమ సమాచారాలు తెలుసుకొని సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పుడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. చదువుకున్న కొంతమంది స్నేహితులను ఆహ్వానించి పిలవడం జరిగింది. వారు మాట్లాడుతూ చిన్ననాడు చదివి విడిపోయిన అపుర్వ ఘట్టానికి మమ్మల్ని ఆహ్వానించి పిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమతో పాటు చదువుకున్న జానిమియా చనిపోవడం తో ఆకుటుంబానికి ఆసరగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు వెలుగు నాగార్జున, వాస కృష్ణ కమల్, సాయి కృష్ణ, బండ్ల రవి, ఓరుగంటి రామ్మూర్తి, గండూరి కృష్ణ, విజయలక్ష్మి, రాంబాయి, వరలక్ష్మి, రాధా, సరళ, ఫాతిమా పాల్గొన్నారు.

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌గా గిరిధర్‌రెడ్డి



నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌గా మండల కేంద్రానికి చెందిన తీగల గిరిధర్ రెడ్డి నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న డైరెక్టర్లు రామసహాయం మమతా దేవి, బత్తుల నాగమల్లు, సంగెం నరసయ్య, వాసం వెంకన్న, కారింగుల ఏక సాయిలు, ఎండి నసీమా బేగం, బానోతు శ్రీను, భూక్యా మధు, పాక అమృత మల్లు కొమ్ము వెంకన్న , బండారు దయాకర్ లను నియమించినట్లు తెలిపారు.

ముమ్మరంగా సాంబమసూరి కొనుగోలు

నవతెలంగాణ-మునగాల



మండలంలోని బరాఖత్ గూడెం పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ముమ్మరంగా సాంబ మసూరి ధాన్యం కాంటాలు అవుతున్నాయి. ఈ నెల 13నుంచి సెంటర్‌లో కాంటాలు నిర్వహిస్తున్నట్లు సంఘం సిఈఓ రాజుల బస వయ్య తెలిపారు.నవంబరు 24 వరకు 82మంది రైతుల నుంచి 9500 బస్తాల ధాన్యం కోనుగోలు చేసినట్లు తెలిపారు.ధాన్యానికి సంబందించిన పెమెంటును మూడు రోజుల్లో రైతులు ఖాతా ల్లో జమ చేస్తున్నట్లు ఆయన తెలి పారు.మునగాల ఐకెపి సెంటర్ ద్వారా 702బస్తాల ధాన్యం కాటా అయినట్లు నిర్వాహకురాలు సా మ్రాజ్యం తెలిపారు.రైతులు ధా న్యం కొనుగోలు కేంద్రాల్లో పంటలు ను విక్రయించి మద్దతు ధరలు పొందాలని వారు సూచించారు.

గిరిజన సభకు భారీగా తరలిరావాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

నేడు మహబూబాబాద్‌లో జరిగే గిరిజన సభలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఉదయం 9 గంటలకు, అర్వపల్లి మీదుగా వెళుతున్నందున తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం కేటీఆర్‌కి స్వాగతం పలికేందుకు తిరుమలగిరి మండలం మరియు మున్సిపాలిటీ సంబంధించిన సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డ్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు ,మహిళా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని బీఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి తెలిపారు ..

నేడు కేటీఆర్‌కు ఘనస్వాగతం పలకాలి

నవ తెలంగాణ-అర్వపల్లి

కేటీఆర్ ఘన స్వాగతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జడ్పిటిసి దావల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. నేడు లంగ చర్ల రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రైతులపై చేసిన దాడికి నిరసనగా మహబూబాద్ జిల్లా కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఘన స్వాగతం ఉత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని బూరుగడ్డలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల కుటుంబ సమేత వన సమారాధన కార్తీక వనభోజనాలు ఆదివారం మంజునాథ శ్రీను, గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టారు. అయ్యప్పస్వామి దీక్ష తీసుకున్న 50 అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న 50 అయ్యప్ప కుటుంబాలు సుమారు 200 మంది బూరుగడ్డ శాల్మిని కంద ఆది వరాహాలక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి దేవాలయం నందు దైవ సన్నిదిలో ఉసిరి వృక్షం కింద వన భోజన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా మంజునాథ శ్రీను గురుస్వామిని అయ్యప్పలంతా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుజ్జయ్య, గురుస్వామి, సామాజిక కార్యకర్త ఆకుల రాము, స్వామి, గురులింగం, స్వామి, ఉసిరికాయల సైదులు, స్వామి, లింగయ్య, స్వామి, జేబీఎల్ స్వామి పాల్గొన్నారు.

కొత్తగూడెం ఐకేపీలో దోపిడీ !

- ధాన్యము కొనుగోలు కేంద్రాల్లో దగా పడుతున్న అన్నదాత



నవతెలంగాణ-మోతె

మండలంలోని కొత్తగూడెం ఐకెపి కేంద్రంలో రైతులు దగా పడుతున్నారు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారంగా అధికంగా 41 కేజీల 400 గ్రాములు సన్న రకము ధాన్యము మించి తూకం వేస్తున్నారు. అసలు 41 కేజీలే అని అధికారులు చెప్తున్నా అంతకుమించి కాంటాలు అమాలీలు తూకం అధికంగా వేస్తున్నారని అడగగా ఐకెపి సిబ్బంది చెప్పినట్లు చేస్తున్నామని చెప్పారు. 13 ఐకెపి కేంద్రాలు 5 మ్యాక్స్ కేంద్రాలు ఆరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు 6 వెలిశాయి కేంద్రానికి వచ్చిన ధాన్యానికి తేమ ఉందని సాకుతో కేంద్రంలో 15 రోజుల నుండి ఆరబెడుతున్నారు. బురకచర్ల గ్రామంలో సన్నరకు ధాన్యం నెల రోజుల నుండి నిల్వ ఉంచినా ఎవరూ పట్టించుకోకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు బిక్కుబిక్కుమంటుంటే తెచ్చిన ధాన్యానికి తూకంలో మోసం చేస్తున్నారని చెప్తున్నారు. అసలు తూకం ఎంత అనే రైతులు తెలవక తికమక పడుతున్నారు. ఒకపక్క ఆకాశంలో మబ్బులు కమ్మితే వర్షం వచ్చి నష్టపోతామేనని వేదన ఐకెపి కేంద్రాల్లో మాక్స్ కేంద్రాలలో రైతు దోపిడీకి గురవుతున్నట్లు సమాచారం 41 కేజీల వరకు తూకం వేయవచ్చని అధికారులు చెబుతున్నా.. కొన్ని కేంద్రాల్లో 50 గ్రాములనుండి 200 గ్రాముల వరకు అధికంగా తూకం వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. వర్షం వస్తే ధాన్యం రాశులు తడుస్తాయేమోనని భయంతో సొంత ఖర్చులతో ధాన్యము అడుగుభాగాన, పైభాగాన పట్టాలు కప్పుకుంటున్నారు, వెంటనే ధాన్యాన్ని మిల్లులో తరలించి విక్రయించాలని రైతులు వేడుకుంటున్నారు.

ఐకేపీ సిబ్బంది దోపిడీకి పాల్పడుతున్నారు: గార్లపాటి లక్ష్మినరసింహారెడ్డి (కొత్తగూడెం రైతు)



ఐకేపీ కొనుగోలు కేంద్రానికి 180 క్వింటాల ధాన్యం తీసుకొచ్చా.. ఇక్కడ ఐకెపి సిబ్బంది దోపిడీకి పాల్పడుతున్నారు.

ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలి



- మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం
- తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఊరూరి పాదయాత్ర పేటలో ప్రారంభం

నవతెలంగాణ-సూర్యాపేట

ఆరు దశాబ్దాల పాటు ఎంతో మంది ఉద్యమకారులు పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కుంట్ల ధర్మార్జున్లు అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి వారికి తగిన గౌరవం కల్పించాలని కోరుతూ మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఊరూరా నిర్వహించే పాదయాత్ర ఆదివారం స్థానిక రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమించిన ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వాని కైన గుణపాఠం తప్పదని పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు 241కిలో మీటర్లు పాదయాత్రగా ఉరూరా సాగుతూ ప్రజా ప్రతినిధులకు వినతులు సమర్పిస్తూ ఆఖరుగా భద్రచలం చేరుకొని ఉద్యమకారులను గుర్తించే సద్బుద్ధిని ప్రభుత్వానికి కల్పించాలని ఆ శ్రీరామచంద్రుడికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించకపోవడంతో పాటు అమరుల కుటుంబాలను ఆదుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఉద్యమకారులను గుర్తించి వారి ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు వారికి తగిన గౌరవం కల్పిస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రతి పథకంలో అవకాశం కల్పిస్తామని, ఇండ్లు కట్టిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులను గుర్తించి తగిన గౌరవం కల్పించడంతో పాటు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, సముచితరీతిలో పింఛన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ 1969 తొలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు మిర్యాల వెంకటేశ్వర్లు, కొణతం అప్పిరెడ్డి, కోతి మాధవి మధుసూదన్రెడ్డి, ఎస్.కె.యూసుఫ్, కట్బోజు గోపి, మేడెబోయిన గంగయ్య, కొత్తగట్టు యాకయ్య, పాక సోమయ్య, గూడ సాయిగౌడ్, మోర శైలేందర్, ఏర్పుల రాములు, ఎం.డి. రహమాన్ అలి, సామ శ్రీనివాస్ డ్ల, బాణాల శ్రీను, సంకెపల్లి రఘునందన్రెడ్డి, తోట ఉప్పలయ్య, ఏర్పుల వీరనాథ్, ఏర్పుల నర్సయ్య, మల్లేష్నత, కుసుమ సిద్ధారెడ్డ, సర్గం మల్లయ్య, గడ్డం యాదగిరి, కన్నెబోయిన రమేష్, ఈరేటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించాలి



నవతెలంగాణ-హుజూర్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం నియమించే వివిధ శాఖలలో నామినేటెడ్ పదవులలో ఆర్యవైశ్యులకు సముచితమైన స్థానం కల్పించాలని పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని కల్వకొలను రామనాథం ప్రసాద్ మామిడి తోటలో ఆర్యవైశ్యుల వనభోజన కార్యక్రమాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లోనూ వివిధ ప్రభుత్వ సంస్థల్లోనూ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోనూ భద్రాచలం రాముల వారి దేవస్థానంలోనూ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోనూ వేములవాడ రాజరాజేశ్వరి స్వామి దేవస్థానం బాసర కాలేశ్వరం హనుమకొండలోని భద్రకాళివంటి దేవాలయాల్లో కీసర మరియు కొండగట్టు దేవాలయాల్లో ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవులను కేటాయించాలన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వనభోజనాలను విజయవంతంగా జరుపుకున్నట్లు ఆదివారం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, మాజీ అధ్యక్షులు కుక్కడపు రామ్మోహన్ రావు, గెల్లి అప్పారావు, గజ్జి ప్రభాకర్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు నీరుమల్ల అయ్యప్ప, చిల్లం చర్ల ఆనంద్ ఓరుగంటి మట్టయ్య, గుండా రమేష్, అనంతరాములు, ఏలూరి రాంబాబు, వీర్లపాటి గాయత్రి భాస్కర్ తొడుపునూరి శేఖర్ పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హన్మాపురం గ్రామంలో వాహనాల తనిఖీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలో భువనగిరి రూరల్ ఎస్సై వి.సంతోష్‌కుమార్ ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనాల యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు.ముఖ్యంగా హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించినట్లు తెలిపారు.రోడ్డుపై



వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, వాహనదారులు సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతు కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం శారాజీపేట పాల సొసైటీ సంఘంలో పాడి రైతు పెండ్యాల సాయి కుమార్ ఇటీవల మరణించగా, నామిని అయిన పెండ్యాల సునీత యూనియన్ తరపున రూ.10వేల ఆర్థికసాయాన్ని నార్మల్ మదర్‌డెయిరీ జిల్లా డైరెక్టర్ బత్తుల నరేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ రంగారెడ్డి యూనియన్‌ను నష్టాల నుండి లాభాల బాటలోకి రప్పించేందుకు ప్రభుత్వ సహకారంతో అన్ని రకాల ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నామని చెప్పారు.సంస్థ మనుగడ కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మోరిగాడి ఉప్పలయ్య, పెండ్యాల సత్యనారాయణ, ఐల యాకయ్య, పుట్టల నర్సింహులు,దూడల ఆంజనేయులు, పాల సెంటర్ సెక్రెటరీ కంతి మహేందర్ పాల్గొన్నారు.

మల్లయ్య ఆశయ సాధనకు పోరాడుతాం

- **జూకంటి అయిలిమల్లయ్య స్తూపాన్ని ఆవిష్కరించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అలీ మల్లయ్య ఆశయ సాధన కొరకు కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతామని, సీపీఎం నాయకుల మరణం వృథా కానివ్వమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆలేరు మండలం టంగుటూరు గ్రామ సీపీఐ ఎం మాజీ కార్యదర్శి జూకంటి అయిలిమల్లయ్య స్థూపాన్ని ఆదివారం ఆవిష్కరించి, పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ టంగుటూరు గ్రామం పోరాటాలకు పుట్టినిల్లని ,ఎందరో విప్లవ వీరులనుగన్న పోరాటాల గడ్డ టంగుటూరు అని



కొనియాడారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టి ఎర్రజెండా నాయకత్వంలోకి రావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు టంగుటూరులో సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ ఎం టంగుటూరు గ్రామ సహాయ కార్యదర్శి కూరాకుల మల్లికార్జున్ సమావేశానికి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, జిల్లా నాయకులు ఎం.ఎ. ఇక్బాల్, మండల నాయకులు సుదగాని సత్యరాజయ్య, నల్లమాసతులసయ్య, రావణ్, గ్రామ కార్యదర్శి మడిపెల్లి ఉప్పలయ్య, నాయకులు ఎలగందులరాములు, ఘనగాని మల్లేష్, గ్యార అశోక్, మాదని నవీన్, నల్లమాసా ఉదయ్, జూకంటి అయిలి మల్లయ్య కుమారులు జూకంటి సిద్దులు, జూకంటి అంజనేయులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



హనుమాపురంలో టీడీపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని హనుమపురం గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ భువనగిరి పార్లమెంటు కన్వీనర్ కుందార కృష్ణాచారి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై, ప్రారంభించి, మాట్లాడారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలో టీడీపీ పూర్వ వైభవం వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు కల్లూరు నవీన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రేగు బీరప్ప, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత నర్సింహులు పాల్గొన్నారు.



బీఎస్పీ జనకల్యాణ దివాస్

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం బీఎస్పీ జనకల్యాణ దివాస్ కార్యక్రమాన్ని ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి మొరిగిడి శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రైల్వేగేట్ యాదగిరి టీస్టాల్ వద్ద కరపత్రాన్ని విడుదల చేశారు.స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షులు బి.మహేందర్, జిల్లా కోశాధికారి ఎస్.భిక్షపతి, బొమ్మలరామారం మండల నాయకులు ప్రవీణ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఆలేరు విద్యార్థులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఆలేరు విద్యార్థులు ఎంపికయ్యారు. 68వ ఎస్ జీఎఫ్ ఉమ్మడి నల్లగొండ హాకీ అండర్ /14 బాలుల విభాగంలో ,ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులు, రాజా బోయిన మణి, శనిగారం పార్థసారథి, రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయి నెల 28 నుండి డిసెంబరు ఒకటి వరకు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో జరిగే క్రీడలలో పాల్గొంటారు. క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పూలనాగయ్య ఉపాధ్యాయబృందం, గ్రామపెద్దలు అభినందించారు.

కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలుకుదాం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మహబూబాద్ పర్యటనకు మన జిల్లా నుండి వెళుతున్న సందర్భంగా జిల్లాలోని పోచంపల్లి కమాన్ వద్ద కేటీఆర్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని ఘనస్వాగతం పలకాలని మాజీ ఎమ్మెల్యే, ,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ తెలిపారు.ఈమేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.



జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయచైర్మెన్‌గా ఎన్నికైన ఎండీ అవేజుర్రహేమాన్ చిస్తీకి యాదాద్రి జిల్లా ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో గజమాలతో,శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.అనంతరం మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బట్టు రామచంద్రయ్య, ఎం. డి.షరీఫ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ముస్లిం మైనారిటీ అభ్యర్థికి ఇంత పెద్దపదవి రావడం నిజంగా సంతోషదగ్గ విషయమన్నారు.కష్టపడిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మజహర్ సలీం ముల్తాని, రాషెద్, సలావొద్దీన్ అతహర్, లయీక్అహ్మద్, ఇంతియాజ్ యూనుస్, హనీఫ్ పప్పు, సిద్దిఖ్ హఫీజ్, వసీమ్ మన్సూర్ జలీల్, సుజావద్దీన్ యూసుఫ్ సమీర్, ఆమెర్ అమానతుల్లా, సాదిక్ పాషా జుబెర్, సల్మాన్ జబ్బార్ యూసుఫ్, హనీఫ్ సాయి కిరణ్, పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా స్థానికసంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులదే విజయం

నవతెలంగాణ-రాజపేట

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాజపేట మండలంలో కాంగ్రెస్ అభ్యర్థులే ఘనవిజయం సాధిస్తారని కాంగ్రెస్ మండల నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న పథకాలు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వల్ల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు.ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడతారని జోస్యం చెప్పారు.

ప్రజా పోరాటాల సారథి సీపీఐ(ఎం)ను బలపరచండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రజాపోరాటాల సారథి సీపీఐ(ఎం) నిర్వహించే ప్రజా పోరాటాలను బలపరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు కోరారు.ఆదివారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16, 17వ తేదీలలో చౌటుప్పల్‌లో జరిగే ఆ పార్టీ మూడవ జిల్లా మహాసభలను పురస్కరించుకొని పెద్దకందుకూరులో ఇంటింటికి



సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంగ నరసింహులు మాట్లాడుతూ బలపరిచి, సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాలకు విరాళాలు ఇవ్వాలని కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడాలని, సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.యాదగిరిగుట్టమండలం అభివృద్ధి స్థానికులకు అందాలన్నారు. మండలంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇళ్లస్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. 15,16, 17 డిసెంబర్ నెలలో జరిగే మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధి సమస్యలపై చర్చించి ఉద్యమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని కోరారు. రైతు భరోసా అందకపోవడం మూలంగా పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక రైతులు తీవ్రమైన ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని కోరారు.మండలంలో పేరుకపోయిన సమస్యలను అన్నింటినీ ఇంటింటికీ సీపీఐఎం ద్వారా గుర్తించి వాటి పరిష్కారం కొరకు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలను పెరుగుకుండా నియంత్రించడంలో విఫలమయ్యాయని, ఇప్పటికైనా ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, నాయకులు భీమగాని రాములుగౌడ్, కాలే స్వామి, జమ్ము వెంకటేష్, గుర్రంకిష్టయ్య, నమిలే సరేష్, ముప్పిడి శంకరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

29న దీక్ష దివాస్‌ను విజయవంతం చేయండి

- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 29వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2009 సంవత్సరంలో నవంబర్ 29న కరీంనగర్ నుంచి బయలుదేరి దీక్ష దివాస్ లో పాల్గొన్నారు . ఆయనను ఆరెస్ట్ చేసి ఖమ్మం జైల్లో పెట్టడం వలన ఆయన ఆరోగ్యం క్షీణించిందని, నిమ్స్ హాస్పటల్లో చేర్పించిన దీక్షను కొనసాగించగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ కార్యకర్తలు ఉవ్వెత్తున ఉద్యమం కొనసాగించగా డిసెంబర్ 9న కేంద్ర హోం శాఖ మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయడంతో దీక్షను విరమించారన్నారు.మాజీ సీఎం కేసీఆర్ దీక్ష దివాస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈనెల 29న దీక్ష దివాసుల నిర్వహించాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారని తెలిపారు. ఈనెల 26వ తేదీన బీఆర్ఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, అందరు ఉదయం 11 గంటలకు హాజరుకావాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.దీక్షా దివాస్ కార్యక్రమంపై చర్చించి ,29 న కార్యక్రమం జయప్రదం చేసేందుకు 26వ రోజున రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కన్నతల్లి లాంటి టిఆర్ఎస్ పార్టీని , ప్రజలు ఓడించి కాంగ్రెస్ ను గెలిపించారని, ఒక సంవత్సర కాలంలో ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో తెలంగాణ ప్రజలు



ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అమలు కాని దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. దీక్ష దివాస్ ను తెలంగాణ మేధావులు, కళాకారులు , అందరూ పాల్గొని తెలంగాణ సమాజాన్ని మేలుకొల్పాలని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ మహబూబాద్ వెళ్తుండగా పోచంపల్లిలో సోమవారం స్వాగతం పలకనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సుబ్బూర్ బీరు మల్లయ్య, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, మండల అధ్యక్షులు జనగాంపాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఈర్ల కృష్ణ, సుభాష్, నర్సిరెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ దినోత్సవాలు జరపాలి

- **కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, దుబ్బలింగం, అన్నంపట్ల కృష్ణ**

నవతెలంగాణ-భువనగిరి



తరతరాలుగా కులవివక్ష అంటరానితనం, అనేక అవమానాలకు గురవుతున్న దళితుల ఆత్మగౌరవం కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండేలా జిల్లాలోని మండలాలలో ప్రతినెల 30వ తేదీన ఏదో ఒక గ్రామంలో పౌర హక్కుల దినం నిర్వహించి అవగాహనా కార్యక్రమం చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుబ్బలింగం, అన్నంపట్ల కృష్ణ డిమాండ్ చేశారు.నూతనంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన సందర్భంగా వారు మాట్లాడారు.శాస్త్ర సాంకేతికరంగాలలో ప్రపంచంతో పోటీగా ఎన్నో రేట్లు అభివృద్ధి చెందిన భారతదేశంలో నేటికీ సాటి మనుషులను మనుషులుగా చూసే వ్యవస్థ ఇంకా రాలేదన్నారు.సనాతన ధర్మం పేరుతో నేటికీ గ్రామాలలో దళితులను గుడిలోనికి రానివ్వడం లేదన్నారు.తాగే మంచినీళ్ల వద్ద గ్రామ పంచాయతీల వద్ద దళితులపై ఇంకా వివక్ష కొనసాగుతుందన్నారు.పైకి కనబడని అనేక రకాల వివక్షలు ఎస్సీలు, ఎస్టీలు అనుభవిస్తున్నాం 'న్నారు.ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయకపోవడం వలన దళితులపై దాడులు,దౌర్జన్యాలు, కులాంతర వివాహం చేసుకుంటే కులదురహంకార హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్త ం చేశారు.ఎంతో అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్న పాలకులు సామాజిక వివక్షను రూపు మాపలేక పోతున్నారన్నారు.ప్రభుత్వాలు మారిన వ్యక్తులు పాలకులుగా మారుతున్నారు తప్ప వారి విధానాలు ధనవంతులకు, అగ్రకులాలకు అనుకూలంగా ఉంటున్నాయని తెలిపారు.రెక్కల కష్టంపై ఆధారపడే దళితులకు అవమానాలు తప్పడం లేదన్నారు.భూమి లేని దళితులు అగ్రవర్ణ భూస్వాములపై ఆధారపడి జీవించాల్సి వస్తుందన్నారు. భూమిలేనటువంటి దళితులను ప్రభుత్వం గుర్తించి ప్రతి కుటుంబానికి మోడీ ఎకరాల భూమి ఇచ్చి ,ఆర్థికంగా అభివృద్ధి గ్రామాలలో సమావేశాలు నిర్వహించి సహపంక్తి భోజనాల ద్వారా ప్రజలందరికీ చైతన్యపరిచినప్పుడే సామాజిక ఆర్థిక అంతరాలను అరికట్టవచ్చన్నారు.

సీపీఐ(ఎం)ను ఆదరించండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం)ను ఆదరించండని, చేపడుతున్న ప్రజా ఉద్యమాలను బలపరచాలని సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆలేరు మండలం పటేల్‌గూడెం గ్రామంలో ఆదివారం ఎర్రజెండాను, ఆదరించి, ప్రజా పోరాటాలను బలపరిచి సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాలకు విరాళాలు ఇవ్వాలని కోరుతూ ఆదివారం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మూడవ మహాసభలని జయప్రదం చేయాలని కోరుతూ, ఇంటింటికీ తిరిగి సమస్యలను అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) డిసెంబర్ 15, 16, 17వ తేదీలలో చౌటుప్పల పట్టణంలో జిల్లా 3వ మహాసభలు



నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ మహాసభల జయప్రదం కోసం, ప్రజా పోరాటాల నిర్వహణ కోసం ప్రజలందరూ విరాళాలు ఇచ్చి సీపీఎం పార్టీని ఆదరించాలన్నారు.జిల్లా ఏర్పడి 8 ఏండ్లు గడిచినా ప్రజా సమస్యలు పరిష్కారం నోచుకోలేదన్నారు.వ్యవసాయమే జీవనాధారమైన చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతాంగంకు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతు వందలాది ఎకరాల భూములు బీడు భూములుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా , మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో పేరుకపోయిన సమస్యలన్నంటిని ఇంటింటికీ సీపీఐ(ఎం) ద్వారా గుర్తించి వాటి పరిష్కారం కొరకు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలను పెరుగుకుండా నియంత్రించడంలో విఫలమయ్యాయని, ఇప్పటికైనా ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, నిడిగొండ వాలి, గ్యార భాస్కర్, లక్ష్మయ్య, అశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

సీపీఐ(ఎం) జిల్లామూడో మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పల్‌లో జరిగే ఆ పార్టీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు, పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం కోరారు.



ఆదివారం మండల కేంద్రంలో పార్టీ బహిరంగ సభ ప్రచార పత్రికలను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను గుర్తించాలని కోరారు. మహాసభలకు నిధులను సేకరించాలని కోరారు.అనంతరం మండలంలోని తుక్కాపురం గ్రామంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించి, నిధులను సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డిజైన్ నాయకులు రచ్చ గోవర్ధన,టౌన్ కార్యదర్శి రాసమల్ల సత్తయ్య ,పార్టీ తుక్కాపురం గ్రామ శాఖ కార్యదర్శి మల్లెల శ్రీశైలం, మండల కమిటీసభ్యులు తుమ్మల సత్యనారా యణరెడ్డి, వెంకటరెడ్డి, గాజుల ఎల్లేష్ హుస్సేన్, భిక్షపతి పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో ఆరోగ్య శాఖాధికారులు హాస్టల్ బాట

నవతెలంగాణ-భువనగిరి

కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య జిల్లా అధికారి డాక్టర్ ఎం.మనోహర్ ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ జిల్లాలోని 89 ప్రభుత్వ ఆస్టలలో వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరాల ద్వారా అన్ని హాస్టల్లో పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత శీతాకాలంలో వచ్చే వ్యాధులపై హాస్టల్ సిబ్బందికి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల ఆరోగ్యస్థితిగతులను పరిశీలించి అవసరమైన వారికి చికిత్స అందించారు. వంటపాత్రలు,వంటసామగ్రి నిర్వహణపై హాస్టల్‌లోని వంట సిబ్బందికి తగ్గిన సూచనలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,,గ్రామీణ అభివృద్ధి శాఖ, గిరిజన సాంఘిక సంక్షేమ శాఖల అధికారుల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా జిల్లాలోని హాస్టల్లో పర్యవేక్షిస్తున్నారు.

ఆలేరు నియోజకవర్గాన్ని కరువు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతా

- **గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఆలేరు నియోజకవర్గంను కరువు రహిత ప్రాంతంగా తీర్చి దిద్ది, తెలంగాణకు ధాన్య భాండాగారంగా చేయడమే తన సంకల్పమని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.ఆదివారం, యాదగిరిగుట్ట మండలం మైలర్‌గూడెం గ్రామ చెరువు నిండి అలుగు పారుతుండటం తో బీర్ల ఐలయ్య గ్రామస్తులు, రైతులతో కలిసి పసుపు కుంకుమ వేసి, హారతి ఇచ్చి, పువ్వులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు కాంగ్రెస్ యాదగిరిగుట్ట మండల ఉపాధ్యక్షులు బండి అశోక్, గ్రామస్తులతో కలిసి ఘనస్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. కొద్దిరోజులుగా జలయజ్ఞంలో భాగంగా ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో ఉన్న చెరువులను గోదావరి జలాలతో నింపుతున్నారన్నారు.ప్రభుత్వ విప్ బీర్ల



ఐలయ్య మాట్లాడుతూ ప్రతి ఎకరాకు నీళ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సాగునీరు తాగునీరుతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా మదర్‌డెయిరీ డైరెక్టర్ పుప్పాల నరసింహులు, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు బందారపు భిక్షపతిగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కాదురి భానుచందర్, బరిగే రామచందర్, ఆకుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పలు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డు ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వారి కుమారులు ఎలబోయిన రవిశంకర్, శ్రీహరి,విశ్వనాథ్, మాజీ ఎంపిపి చిమ్ముల సుధీర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ గూదే బాలనర్సింహా యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు పొలగొని



వెంకటేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కుశంగల సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ కుక్కుదువు రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భరత్, గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కుదువు ఉపేందర్, మండల నాయకులు కట్ట శ్రీకాంత్, బోనంకుర మల్లేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన చిన్నం బాలరాజు రైతు యొక్క పాడి గేదె వ్యవసాయబావి వద్ద సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుద్ఘాతమై ఆదివారం మృతి చెందింది. గేదె విలువ సుమారుగా లక్ష రూపాయల నష్టం ఉంటుందని బాధితుడు వాపోయాడు.ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాడు.

బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-వేములపల్లి



బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన బంటు సైదులు (37) రావులపెంట చెరువు ఒడ్డులో ఉన్న చలి చీములపాలెం గ్రామానికి చెందిన చేన్నబోయిన విటల్ వ్యవసాయ బావిలో మోటర్ మరమ్మతు కోసం బాయిలోకి దిగి ఊబిలో చిక్కి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. స్థానికులు బావిలో గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హాలియాలో గర్జించిన తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-హాలియా



హాలియా మున్సిపాలిటీ కుమ్మరి సంఘం సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మొల్లమాంబ విగ్రహం పెట్టి కొబ్బరి కాయ కొట్టండి మీరు చేసిన పాపం కొంచెం అయిన పోతదిఅని అన్నారు. కుమ్మరి బిడ్డకి జరిగిన అన్యాయానికి యాదవ్ అన్న, గౌడ అన్న, మున్నూరు కాపు అన్న, పద్మశాలి అన్న, ఆఖరికి గంగిరెద్దుల వాళ్లు కూడా వచ్చారు సమస్త బీసీ లు హాజరు అయ్యారన్నారు. మహబూబ్‌నగర్‌లో ఎర్ర సత్యం అన్న అందరికీ లాగులు తడిపింద్రు.బెల్లి లలిత అక్క ను చంపిన దుర్మార్గులు ఈ రెడ్డిలే, బీసీలు అడుక్కోవడం బంధు చేయాలని అన్నారు. ఓట్లు మీవి సీట్లు కూడా మీవే అని తెలుసుకోండి.రాహుల్ గాంధీ కులగణన కి అనుకూలం అయితే ఇక్కడి నాయకులు మాత్రం ఎటు పోతున్నారో అర్థం కావటం లేదు అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తమ్మడబోయిన అర్జున్, తండు సైదులు గౌడ్, వట్టే జనయ్యా, సూర్యరావు, బాలకృష్ణ, చంద్ర శేఖర్, బీసీ నాయకులు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు ఉమ్మడి నల్గొండ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

21.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- రాష్ట్రంలో కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ.5040.01 కోట్లు
- సన్నాలకు బోనస్ రూ.283.25 కోట్లు
- రైతులెవ్వరూ తొందరపడొద్దు
- జనవరి 10 వరకు ధాన్యం కొనుగోలుకేంద్రాలు
- చివరి గ్రామంలో చివరి గింజ వరకు కొనుగోళ్లకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- ధాన్యాం కొనుగోళ్లకు మూడు రోజుల వ్యవధిలో చెల్లింపులు
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 21.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం హుజూర్ నగర్‌లోరాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆయన వివరాలు అడిగి తెలుసుకుని సంబంధిత వివరాలతో ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ.5040.01 కోట్లు అని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో దొడ్డురకం 16.06 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా,సన్నాలు 5.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందన్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ఇప్పటి వరకు రూ.283.25 కోట్లు అయ్యిందని అందులో ఇప్పటికే రూ.8.17 కోట్లు చెల్లింపులు జరిగాయన్నారు. నేటి వరకురూ. 5040.01 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చెయ్యగారూ. 2760.22 కోట్ల చెల్లింపులు జరిగినట్లు ఆయన తెలిపారు.ఈ రోజు వరకు మొత్తం 3 లక్షల 50 వేల 311 మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చెయ్యగా కోతలు పూర్తిస్థాయిలో జరుగుతుండటంతో కొనుగోలు కేంద్రాలకు విరివిగా ధాన్యం వస్తుందన్నారు. సన్నాల ప్రోత్సాహకానికి గాను రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించిన నేపద్యంలో 78,686 మంది రైతులు సన్నాలు పండించగా 2 లక్షల 71 వేల 655 మంది రైతులు దొడ్డురకం పండించు కున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,191 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదనలు రాగ ఇప్పటి వరకు 7,990 కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.గత సంవత్సరం ఇదే రోజుకు 5,543 కొనుగోలు కేంద్రాలను అప్పటి ప్రభుత్వం ప్రారంభిస్తే ఈ ఖరీఫ్ లో ఈ రోజుకే 7,990 కేంద్రాలను ప్రారంబించినట్లు ఆయన పేర్కొన్నారు. అంటే గతానికంటే ఈ ఖరీఫ్ లో రోజుకు 2447 కొనుగోలు కేంద్రాలను ఎక్కువ ప్రారంభించా మన్నారు.అంతే గాకుండా గత ఖరీఫ్ తో పోలిస్తే ఈ రోజుకు గతంలో కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం 20.6 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా ఈ ఖరీఫ్ లో ఈ రోజుకు 21.73 లక్షల మెట్రిక్ టన్నులని అంటే పోయిన సంవత్సరం ఈ రోజుకు ఈ ఖరీఫ్ లో ఈ రోజుకు సేకరించిన ధాన్యంలో 1.67 లక్షల ధాన్యాన్ని ఎక్కువగా సేకరించామన్నారు. ధాన్యం కొనుగోలుకు గాను రైతులకు చెల్లించిన చెల్లింపులలోనూ వ్యత్యాసం ఉందన్నారు. గత సంవత్సరం ఈ రోజు నాటికిరూ. 2414.23 కోట్లు చెల్లిస్తే నేటి వరకు రూ. 2,760.22 కోట్లు అని గతంలో ఇదే రోజును పోల్చి చూస్తే ఈరోజుకు 345.99 కోట్లు అధికమని ఆయన వివరించారు.ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సైతం జరగని దిగుబడి ఈ సంవత్సరం తెలంగాణాలో వచ్చిందన్నారు. 66.07 లక్షల ఎకరాలలో 40 లక్షల మంది రైతులు చేసిన సేద్యానికి 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని ఇది యావత్ భారత దేశంలోనే రికార్డ్ సృష్టిస్తోందన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు ఎవ్వరూ తొందరపడొద్దని జనవరి 10 వరకు కొనుగోళ్లు కొనసాగుతాయని ఆయన ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్ళకు చెల్లింపులలో ఎక్కడా జాప్యం జరగకుండా ఆదేశాలు జారీ చేశామన్నారు. మూడు రోజుల వ్యవధిలో చెల్లింపులు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతాంగానికి భరోసా ఇచ్చారు. చివరి గ్రామంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు.



నూతన విద్యా విధానం 2020ను రద్దు చేయాలి

- జాతీయ పతాకం, ఎస్టీఎఫ్ఐ, టీఎస్‌యూటీఎఫ్ పతాక ఆవిష్కరణ
- అమరుల చిత్రపటాలకు స్తూపానికి నివాళులు
- ఉత్సాహభరితంగా సాగిన యూటీఎఫ్ మహాసభలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ గార్డెన్స్‌లో అమరజీవి బలరాం వేదిక, ఎల్లందుల భిక్షం ప్రాంగణంలోఉత్సాభరిత వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా ఆరో మహాసభలు. అత్యంత వైభవంగా నిర్వమించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను సీనియర్ నాయకులు ఏ పాల సురేందర్‌రెడ్డి, ఎస్టీఎఫ్ఐ జెండాను కుకుడాల గోవర్ధన్ యూటీఎఫ్ జెండాను రాధారపు భిక్షపతి, ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపానికి, అమరుల చిత్రపటాలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొంతమేరకు ప్రయత్నం చేసి పదోన్నతులు బదిలీలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం గ్రామాల్లో ఉన్న రెండు మూడు పాఠశాలలను ఒకే చోటకి చేర్చి విద్యార్థులకు కావలసిన రవాణా సౌకర్యంతో పాటు ఉదయం అల్పాహారము మధ్యాహ్నము భోజనం సాయంత్రం అల్పాహారంతో 6 గంటల వరకు విద్యార్థులు పాఠశాలలో ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తే ప్రభుత్వ పాఠశాలలో బాగుపడతాయన్నారు. రాష్ట్రంలో మండల విద్యాధికారులు 622 మంది ఉండాల్సిన చోట ప్రస్తుతం 475 మంది ఇన్చార్జులుగా విధులు నిర్వహిస్తున్నారని, కేవలం 14 మంది మాత్రమే పూర్తిస్థాయి మండల విద్యాధికారులు ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒక డిప్యూటీ డీఓలను నియమిస్తే 120 మంది అవసరం అవుతారని చెప్పారు. ఈ మహాసభల్లో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి జి.నాగమణి, గ్రంథాలయ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్ నరేందర్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి ప్రధాన కార్యదర్శి ముక్కర్ల యాదయ్య, అధ్యక్షులు ఎం. దామోదర్, సూర్యాపేట అదుప్రాలు సోమయ్య, జన విజ్ఞానవేదిక ప్రధాన కార్యదర్శి కె.రాఫెల్ టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి. శార్యంసుందర్, పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు అంకిరెడ్డి , జిల్లా కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

28, 29వ తేదీలలో మండల ధర్నాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-క్లాక్ టవర్



తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనం వెంటనే చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పదివేల వేతనం అమలుపర్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక దొడ్డి కొమరయ భవనంలో నీరుడు రాజ్యలక్ష్మి అధ్యక్షతన యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వండి పెట్టడానికి కార్మికులు అనేక అప్పులు తెచ్చి ఎదురు పెట్టుబడి పెట్టి రుచికరమైనవంటలు చేసి విద్యార్థులకు అందిస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులు, వేతనాలను చెల్లి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికులకు పదివేల వేతనం ఇస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టారని అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం కావస్తున్న నేటికీ అమలు చేయలేదని వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం పదివేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో వంట పాత్రలు సరిపడా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వంట షెడ్లు లేని చోట వెంటనే నిర్మించి ఇవ్వాలని,వంట చేసేటప్పుడు కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే భద్రత లేదని ప్రమాద బీమా సౌకర్యం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం,గుర్తింపు కార్డులు ప్రోసిడింగ్ ఆర్డర్స్, కాటన్ దుస్తులు డ్రెస్ కోడ్‌గా ఇవ్వాలని కోరారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని, జావాకు అదనంగా వేతనం చెల్లించాలని, ఇప్పుడు ఇచ్చే గౌరవ వేతనం 10 నెలలకే ఇస్తున్నారని దానిని12 నెలలకు పెంచి వంటకు సరిపడా గ్యాస్ ను పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జిని పెంచి ఒక్కొక్క విద్యార్థికి స్లాబ్ రేటు రూ.25 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుడ్లను అంగన్వాడి కేంద్రాల మాదిరిగా సరఫరా చేయాలని ప్రభుత్వం ఇచ్చే గుడ్డు ధర ఐదు రూపాయలు ఉంటే మార్కెట్లో ఏడూ రూపాయలకు దొరుకుతుందని కార్మికులపై అదనంగా రెండు రూపాయల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు రాజ్యలక్ష్మి, సంగీత, ప్రచార కార్యదర్శి కోలేటి ముత్తమ్మ, జిల్లా కమిటీ సభ్యులు అంజమ్మ, కొల్లి రాములు, మాచర్ల యాదమ్మ అలివేలు, సైదమ్మ, సునీత, అండాలు, ప్రమీల, పూలమ్మ, అంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

29న సీపీఐ(ఎం) బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యపేట రూరల్



ఈనెల 29న సూర్యాపేట గాంధీ పార్కులో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మేకనబోయిన శేఖర్ కోరారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 3 టౌన్‌లో 12వ వార్డు పిల్లల మరి, పదో వార్డు కుప్పిరెడ్డి గూడెంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ మాట్లాడుతూ.. ఉద్యమాల పురిటిగడ్డ సూర్యాపేట పట్టణంలో వేలాది మంది ప్రజలు, రెడ్ షర్ట్ వాలంటీర్లతో ప్రదర్శన గాంధీ పార్క్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మేకనబోయిన సైదమ్మ, త్రీ టౌన్ సిపిఎం కార్యదర్శి చిట్లంకి యాదగిరి, సిపిఎం పిల్లల మరి గ్రామ కార్యదర్శి తీగల లింగయ్య, మండల కమిటీ సభ్యులు పందిరి సత్యనారాయణ రెడ్డి, బోళ్ల నాగేందర్ రెడ్డి ,బుల్లెద్దు శ్రీను, శంకర్, కనుక అనసూయమ్మ ,ఆది మల్ల గోపమ్మ, సైదమ్మ, చింతలచెరువు పద్మ, తీగల ఎల్లమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులను ప్రారంభించాలి

- ఏడాదికి 150 రోజులు పని దినాలకు పెంచాలి
- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ పట్టణాల్లో ప్రభుత్వం వెంటనే తమ హామీ ప్రకారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రారంభించి కూలీలందరికీ పని కల్పించాలని, ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 150 రోజుల పని దినాలు పెంచి కూలీలకు పని కల్పించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక సుందరయ్య భవన్ లో ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో రెండోసారి అధికారంలోకొచ్చిన తర్వాత పేదలను కొట్టి పెద్దలకు పెట్టే విధానాలను మరింత పెంచిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు జరుపుతుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున ఆందోళన సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో 5కోట్లా 80 లక్షల మంది రేషన్ కార్డులు ఉన్న లబ్దిదారులు ఉంటే రెండు కోట్ల మంది రేషన్ కార్డులు మోడీ ప్రభుత్వం రద్దు చేసిందుకు పూనుకున్నదని, ఇది పచ్చిదుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చర్యను తమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కోట్ల మంది వలసలు వెళ్తున్న ఈ తరుణంలో వాటిని ప్రభుత్వం పట్టించుకోకుండా రద్దు చేయడం దారుణమని తెలిపారు.ఒక దిక్కు ఆధార్ ప్రామాణికంగా తీసుకోవద్దని స్వయాన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం బీజేపీ అమలు జరపలేదని రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని విమర్శించారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమపథకాలకు ప్రామాణికంగా ఉన్న రేషన్‌కార్డును తీసివేయడం అంటే పేదరికాన్ని, దారిద్యాన్ని పెంచే విధానాలు కావా? అని ప్రశ్నించారు. దీనివలన ఆకలి బాధలు, ఆత్మహత్యలు పెరుగుతాయన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, జల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, గుంటూరు శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.

ఖమ్మం గాలయ్య ఆశయ సాధన కోసంకృషి చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం సంతాపం

నవతెలంగాణ-చండూరు

ఖమ్మం గాలయ్య ఆశయ సాధన ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం ఉదయం గట్టుపల్ మండల కేంద్రంలోఉదయం 8 గంటల ప్రాంతంలో ఖమ్మం గాలయ్య (58) అనారోగ్యంతోమరణించారు.విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) నాయకులు ఆయన భౌతికకాయానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలయ్య చనిపోవడం చాలా బాధాకరమన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే వారని ం కొనియాడారు.గాలయ్య అనేక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించే వారన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసంచివరి శ్వాస విడిచి వరకు ఎర్రజెండా పక్షాన పోరాడిన వ్యక్తి గాలయ్య అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసంప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఎం గట్టుపల మండల కార్యదర్శికర్నాటి మల్లేశం, కెవిపిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్,సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,తెరటుపల్లి మాజీ సర్పంచ్ మల్గే శ్రీశైలం, చేతివృత్తిదారుల సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు కర్నాటి వెంకటేశం,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎండి రబ్బాని, సిపిఎం నాయకులుకక్కునూరు నాగేష్, పసుపుల చెన్నయ్య, ముసుకు బుచ్చిరెడ్డి, ఖమ్మం రాములు, పసుపుల తిరుపతయ్య, పసుపుల రాములు, కిన్నెర భిక్షమయ్య, ఖమ్మంరాకేష్, కర్నాటియాదయ్య, ఖమ్మంమల్లేష్, మొద్దుగాలయ్య, ఖమ్మం అబ్బయ్య, విశ్వనాథ చారితదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

- కాంగ్రెస్ జిల్లా నాయకులు బద్ధం ప్రవీణ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు బద్ధం ప్రవీణ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులు సన్నరకం వరి ధాన్యాన్ని అమ్ముకొని రూ.500 బోనస్ పొందాలని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రూ.2 లక్షల వరకు రుణమాఫీని పూర్తిగా చేసి మాట నిలబెట్టుకుంటుందని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలైన రైతు రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, వంటి పథకాలు అమలు చేసి రేవంత్ రెడ్డి ప్రజల మనసు గెలుచుకున్నారని అన్నారు. లబ్దిదారులు ఎవరు తొందర పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి గృహం మంజూరు అవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల లోపు రుణాన్ని మాఫీ చేయడానికి దాదాపు 5 సంవత్సరాల సమయం పట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రుణమాఫీ చేసిందని ఈ విషయం రైతుల గుర్తించుకోవాలని, ప్రతిపక్షాలు చేసే అసత్య ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని వారు 10 సంవత్సరాల పాలన చేసి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదనిజిల్లా కాంగ్రెస్ నాయకులు బద్ధం ప్రవీణ్ రెడ్డి అన్నారు. గత ఐదేళ్లగా రాష్ట్రంలో గత ప్రభుత్వం ఈ పథకానికి ఎలాంటి నిధులు విడుదల చేయకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. కాంగ్రెస్‌తోనే రైతులకు మరియు బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు బద్ధం ప్రవీణ్ రెడ్డి అన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల

డేటా ఎంట్రీ చాలా ముఖ్యం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సామాజిక, ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ , కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీ చాలా ముఖ్యమని , పూర్తి జాగ్రత్తగా వివరాలను డేటా ఎంట్రీ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఉదయం ఆయన జార?ండ్ రాజధాని రాంచి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని,ఇక డేటా ఎంట్రీ పై దృష్టి సారించాలని, ముఖ్యంగా పూర్తి నాణ్యత తో డేటా ఎంట్రీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో డోర్ లాక్, ఇతర కారణాల వల్ల ప్రజలు ఇళ్ల వద్ద అందుబాటులో లేనట్లయితే ఫోన్ ద్వారా వివరాలు సేకరించి అలాంటి సర్వే వివరాలను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం వలస వెళ్లిన వారి వివరాల నమోదు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.ఇటీవల కొన్ని వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, ఇలాంటి సమస్యలు తలెత్తకుండా పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రత తో పాటు, ఆహారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడ ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని ,ఈ విషయంపై త్వరలోనే సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఈ-జిల్లా మేనేజర్ దుర్గారావు, సిపిఓ వెంకటేశ్వర్లు,తదితరులు హాజరయ్యారు.

బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



డిసెంబర్ 21న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే నిరుద్యోగ, ఏడాది కాంగ్రెస్ ప్రజాపాలనకు కృతజ్ఞత బహిరంగ సభ పోస్టర్‌ను ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ చేసిందని చెప్పారు. కేటీఆర్‌కు నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతికత లేదని,10 ఏండ్లలో పాలించి నిరుద్యోగులను పట్టించుకోలేదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 54,000 ఉద్యోగాల భర్తీ జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణ యువత కోరుకున్న ప్రజా పాలన వచ్చిందని, నిరుద్యోగులకు కొత్తగా న్యూ ఇయర్‌లో మరిన్ని ఉద్యోగాల భర్తీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు తో నిరుద్యోగులకు వరంగా మారబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ అధికార ప్రతినిధి చెనగాని దయాకర్, నూక కిరణ్ యాదవ్,టీపీసీసీ మీడియా కో ఆర్డినేటర్లు వచన్‌కుమార్, శ్రీకాంత్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చేడే మహేందర్,మల్లికార్జునకోట, దనుజయ్, ఓయు ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు మెడ శ్రీను, ఆరె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీలు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. మెజారిటీగా ఉన్నటువంటి బీసీల మనోభావాలను గౌరవించాలని, బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన అన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని లింగం గౌడ్ కోరారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార రిత్యా స్థిరపడిస్నేహితులను తిరిగి కలుసుకోవాలనే సంకల్పంతో ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 50 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి కలుసుకున్నారు. 1973-75 విద్యా సంవత్సరానికి చెందిన బైపీసీ. వంపీసీ విద్యార్థుల సమ్మేళనం చేసుకోవాలన్న సంకల్పంతో వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒకరికొకరు సమాచారం అందించుకున్నారు. దీంతో సమాచారం అందుకున్న వారు సుమారు 50 మంది కళాశాలకు చేరుకోని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోని యోగ క్షేమాలను అడిగి తెలుసుకోని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అందరు దాదాపుగా 60శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులు, 40శాతం మంది వ్యాపారులు వ్యాపారంలో స్థిరపడ్డారు. ఈ కలయికతో పాత స్మృతులను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఎడ్ల కన్నయ్య, జొన్నలగడ్డ లక్ష్మారెడ్డి, డి.మోహన్, బల గడ్డి లక్ష్మారెడ్డి, కె.శ్యామసుందర్‌గుప్తా, రాఘవరెడ్డి, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కూల్చే కుట్రను వ్యతిరేకించండి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్

నవతెలంగాణ-చిట్యాల



రాజ్యాంగాన్ని కూల్చే కుట్రను వ్యతిరేకించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్ పిలుపునిచ్చారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నల్గొండ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఆదివారం నాడు చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య భవనంలో నిర్వహించారు.శిక్షణా తరగతుల ప్రారంభం సందర్భంగా డీవైఎఫ్ఐజెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తీసివేసే కుట్ర చేస్తుందన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే నాయకుడు అనే విధంగా ఏకీకృత రాజ్య వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను తిప్పి కొట్టాలన్నారు. దేశంలో ఒకే ఎన్నిక తీసుకొచ్చి ఖర్చులు తగ్గిస్తామని చెప్తున్న బిజెపి విధానం సరైంది కాదన్నారు ఖర్చులు తగ్గించాలంటే అనేక రంగాల్లో వృధాగా పోతున్న వాటిని తగ్గించాలని, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలను, సహజ వనరుల అప్పగింత లాంటి వాటిని అరికడితే సరిపోతుందన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఎన్నికల విధానంలో మార్పులు ఎందుకని ప్రశ్నించారు.దీన్ని తిప్పి కొట్టడమే నిజమైన దేశభక్తి అని ఆయన గుర్తు చేశారు.గుండాల నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ వడ్డగాని మహేష్, మహమ్మద్ అక్రం, జిట్టా రమేష్, కట్ట లింగస్వామి జిల్లా కమిటీ సభ్యులు పంది నరేష్,అవిశెట్టి కిరణ్, పాలాది కార్తిక్ ,వెలిమినేడు మాజీ ఎంపీటీసీ ఆరూరి శ్రీను,పిట్టంపల్లిమాజీ ఉపసర్పంచ్ మెట్టు పరమేష్, నాయకులు బూరుగు గోపికృష్ణ, జిట్ట సురేష్, యాకూబ్, ఏడుకొండలు, సతీష్, ప్రమోద్, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సదస్సుకు తరలిరండి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సుకు వేలాదిగా తరలిరావాలని ఆ సంఘం మండల కన్వీనర్ రాచకొండ రమేష్ కోరారు.ఆదివారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలన్నారు.రజకులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు.రజకులకు స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టాలన్నారు.ఈనెల 26 న భువనగిరి పట్టణ కేంద్రంలో పెన్నర్ల భవనంలో జరిగే ఈ సదస్సుకు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ హాజరవుతారన్నారు.రజకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపై చర్చిస్తారన్నారు.రజకులు సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి ఉపయోగపడే పలు అంశాలను సదస్సులో చర్చిస్తారన్నారు.ఈ సదస్సుకు అధిక సంఖ్యలో రజకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రామచంద్రం, శ్రీను, యాదయ్య, నర్సింహ, జంగయ్య, పరమేష్,చిన్న నర్సింహ, వట్టిపల్లి బుచ్చయ్య అయితరాజు నర్సింహ, అయితరాజు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే పార్టీ ఎర్రజెండా

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకై ప్రజల పక్షాన పోరాడే పార్టీ ఎర్రజెండా పార్టీ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు అన్నారు. ఆదివారం పీఏ పల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇంటింటా సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా మహాసభల జయప్రదం కోసం షాప్ల వద్ద విరాళాలు సేకరించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 2 ,3, 4వ తేదీల్లోని మిర్యాలగూడ పట్టణంలో జరిగేటటువంటి సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్, సిపిఎం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు ధర్మాపురం దేవయ్య, సిహెచ్ సత్యనారాయణ, బుర్రి విజయ్, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని అనంతపురంలో ఉన్న వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదానం చేశారు. కామిశెట్టి సత్యనారాయణ దంపతులు ఆశ్రమంలో ఉన్న 60 మంది వృద్ధులకు భోజనాలు పెట్టి సహపంక్తి భోజనాలు చేశారు. వృద్ధులకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గూడపూరి లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి సంయుక్త కార్యదర్శి వడ్డె రాజు, వెంకటప్పయ్య, తిప్పన్న మట్టా రెడ్డి, నరేందర్, వరంగి సైదులు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ రవికుమార్, కోడురెక్క మల్లయ్య, జంజిరాల ఇదయ్య, పుట్ట పిచ్చి రెడ్డి, ఆశ్రమం నిర్వాహకులు మోహన్ రెడ్డి, అనంత రెడ్డి, వేముల రాజ్యం పాల్గొన్నారు.



యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా ఆరో మహాసభల్లో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బక్క శ్రీనివాస్‌చారి, ప్రధాన కార్యదర్శిగా పెరిమాల్ల వెంకటేశం,, ఉపాధ్యక్షులుగా నర్రాశేఖర్ రెడ్డి, బడుగు అరుణ, కోశాధికారిగా వైద్య రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తాజ్‌పూర్ దేవాదాయ శాఖ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలస్త్రలోని తాజ్ పూర్ గ్రామములో మాజీ సర్పంచుల అధ్యక్షతన కమిటీ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఆ కమిటీ కి గౌరవ అధ్యక్షులుగా మాజీ సర్పంచులు ఓరుగంటి నాగయ్య గౌడ్, బొమ్మరపు సురేష్ ఎన్నిక కాగా, అధ్యక్షులుగా ర్యాకల శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులుగా -వరుగంటి వేణు, పండుగ కిరణ్, బొమ్మారపు బాలరాజ్, ఓరుగంటి అఖిల్ గౌడ్,ప్రధాన కార్యదర్శి - వరుగంటి రమేష్ గౌడ్,కోశాధికారి - రాంపలి అరుణ్, గంజి సందీప్,సహాయ కార్యదర్శి - వరుగంటి సుధీర్ గౌడ్ ,రాంపల్లి అనిల్ ,సలహాదారులు వరుగంటి కృష్ణ, రాంపల్లి అజయ్, బింగి పాండు, రాంపల్లి నాగరాజు, గుండ్లపల్లి భరత్, ఓరుగంటి సాయి, కొంపల్లి ప్రసాద్ లు ఎన్నికయ్యారు. వీరు పార్టీలకు అతీతంగా గ్రామ దేవాలయాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు.

మండలాన్ని అభివృద్ధిలో ముందుంచుతా

- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు, రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చింతలపాలెం,మఠంపల్లి, హుజూర్‌నగర్

రాష్ట్రం చివరలో ఉన్న చింతలపాలెం మండలాన్ని అభివద్ధిలో ముందంజలో ఉంచుతానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలకేంద్రంలో మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు, రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా చింతలపాలెం మండలకేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళలర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 2.62 కోట్ల రూపాయలతో నిర్మించే తహసీల్దార్ కార్యాలయం, రూ.2.98



చింతలపాలెంలో...

కోట్లతో నిర్మించే మండల పరిషత్ అభివద్ధి కార్యాలయం, రూ.2.38 కోట్లతో నిర్మించే పోలీస్‌స్టేషన్ కార్యాలయాల భవనాలకు అలాగే రూ.10 కోట్లతో మేళ్లచెరువు నుండి చింత్రియాల రోడ్డుకి మేళ్లచెర్వు నుండి 8.6 కి.మీ రోడ్డు బలపర్చడం, 1.4 కి. మీ రోడ్డు వెడల్పు చేసే నిర్మాణపనులకుకలెక్టర్ తేజస్ నంద్ లాల్‌పవార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు మూడు దశబ్దాలుగా నన్ను గుండెల్లో పెట్టుకొన్ని చూసుకుంటున్నారని వారికి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు నేడు నూతన కార్యాలయాల నిర్మాణ పనులకు అలాగే



మఠంపల్లిలో..

రోడ్లకి శంకుస్థాపన చేయడం నాకు చాల సంతోషంగా ఉందన్నారు.తాను మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఈ ప్రాంత అభివద్ధి కోసం రోడ్లు వేపించానని, లిఫ్ట్ ఇరిగేషన్‌ల ద్వారా రైతులకి సాగు నీరు వసతి ఏర్పాట్లు చేశామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని తీసుకొచ్చి అంబేద్కర్ విగ్రహం అలాగే అభివద్ధి పనులు ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు, సంక్షేమ అభివద్ధి పనులు వేగంగా అందుబాటులోకి తెచ్చేందుకు మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 80,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించటం జరిగిందని 48 గంటలలో రైతులకు 100 కోట్ల రూపాయలు జమ చేయటం జరిగిందని తెలిపారు. చింతలపాలెం మండలంలో సిసిఐ ద్వారా రెండు ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తామన్నారు.అనంతరం కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద 15 కోట్ల రూపాయలతో పిఆర్ సిమెంట్ క్రాస్ రోడ్డు నుండి కిష్టాపురం క్రాస్ రోడ్డు వరకు 10.5 కి. మీ. లు రోడ్డు వెడల్పు చేసే పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బీ ఎస్ఐ సత్యనారాయణరెడ్డి, ఈఈ సీతారాం, డీఈ పవన్‌కుమార్, ఎఈ సతీష్ కుమార్, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి, ఆర్ఐ వాసుదేవరావు, అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, శీతరెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం
రూ.500 బోనస్ ఈ ఖరీఫ్ నుండే చెల్లిస్తాం
ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : వరి పంట సాగు చేసిన రైతులు అధైర్యపడొద్దని రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర నీటిసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో పీఏసీ కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న విషయాలు సంబంధిత అధికారులు అడిగి కొనుగోలు కేంద్రాలల్లో రైతులు తెచ్చిన ధాన్యం కొనుగొలు చేయాలని, మద్దతు ధరతో పాటు సన్నాలకు ప్రభుత్వం అందిస్తున్న 500 బోనస్ ఈ ఖరీఫ్ సీజన్ నుండే చెల్లిస్తామన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్‌కు తరలించాలని ఆర్డీవో కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపీవో లావణ్య, నాయకులు, అరుణ్‌కుమార్, దేశ్‌ముఖ్ చెక్కెర వీరారెడ్డి, కందూరు శ్రీనివాస్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివద్ధి
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధిచేస్తా

మఠంపల్లి: నియోజకవర్గంలో అభివద్ధి జరిగిందంటే కాంగ్రెస్ హయాంలోనేనని భారీ నీటిపారుదల, పౌరసరపాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలో హుజూర్నగర్-మట్టపల్లి రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి విస్తరణ పనులకు 80 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు చౌటపల్లి నుండి మఠంపల్లికి 10 కోట్లతో రాహదారి విస్తరణ జరుగుతుందన్నారు.మండలంలో రహదారులు,మట్టపల్లి కష్ణా నదపైవంతెన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందాలాల్‌పవర్, ఆర్‌అండ్ బీ అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజునాయక్, సీనియర్ నాయకులు సామలశివారెడ్డి,మాజీ సర్పంచ్ ఆధూరి స్రవంతి కిషోర్‌రెడ్డి, సింగారపు సైదులు,బచ్చలకూరి బాబు,మాలోత్ భీముడు,కరీం, ధరావత్ నవీన్‌నాయక్, రామచంద్రయ్య,బాబు తదితరులు పాల్గొన్నారు.

38 ఏండ్ల తరువాత విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని ఎంఎఎం ప్రభుత్వ పాఠశాలలో 1985-86 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 38 సంవత్సరాల తరువాత కలుసుకున్నారు. ఆదివారం స్థానిక త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్లో ఎంఎఎం పాఠశాలకు చెందిన 1985-86 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 38 సంవత్సరాల తరువాత కలుసుకున్న స్నేహితులంతా ఆనాటి జ్ఞాపకాలను పంచుకుంటూ నేడు జీవితంలో స్థిరపడిన తీరును తెలుసుకుంటూ పొద్దంతా ఆనందంగా గడిపారు. నాడు విద్యాబుద్ధులు చెప్పి నేడు జీవితంలో తాము ఉన్నతంగా ఏదిగేలా తీర్చిదిద్దిన నాటి ఉపాధ్యాయులు కృష్ణమాచారి, నర్సయ్య, లక్ష్మమ్మ, ముత్తయ్యలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ ఆర్గనైజర్స్ సూర్యాపేట మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, శిరోమణి, భారీ, మల్లికార్జున్,కుంచం వెంకటేశ్వర్లు, కీసర శ్యాం, ఎన్.సురేష్, గుంటి సైదులు, జబీన్, రాజేశ్వరి, హైమావతి, శ్రీలక్ష్మి రమణ, సుకణ్య తదితరులు పాల్గొన్నారు.

'పోలీసులమంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కూన రామకృష్ణకు ఉమ్మాపురం గ్రామ శివారులో భూమి ఉన్నదని, కాస్తూ కబ్జా కలిగి పట్టా కలిగి ఉన్నారని, అట్టి భూ వివాదంలో సమైక్యనగర్ గ్రామానికి చెందిన కూన మహేందర్ నాంపల్లి సర్కిల్ ఆఫీస్‌లో సీఐ డ్రైవర్ పనిచేస్తున్నారని, అతను కొంతకాలంగా వారి పాలి భాగస్తులైన కూన రామకృష్ణను భూమిపైకి వస్తే అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. దీనిపై గతంలో స్థానిక చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని, అయినప్పటికీ భూమి విషయంలో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదారుడు బెదిరింపులకు పాల్పడుతున్న సిఐ డ్రైవర్ కూన మహేందర్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశారు. చింతపల్లి ఎస్సై బి.యాదయ్య వివరణ ఇస్తూ.. ఫిర్యాదు చేసినప్పుడు ఇరువురిని పిలిపించి భూవిషయంలో ఎవరి జోలికి పోకూడదని పిలిచి మాట్లాడి, భూమి విషయంలో ఎవరి దగ్గర భూమికి సంబంధించిన పత్రాలు ఉన్నట్లయితే కోర్టుకు వెళ్లాలని సూచించినట్టు తెలిపారు.

విద్యార్థులతో తహసీల్దార్ అంజిరెడ్డి సహపంక్తి భోజనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్సీ బాలికల వసతి గృహంలో తహసీల్దార్ అంజిరెడ్డి ఆదివారం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు వసతి గృహం పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులను తరగతుల వారిగా పేరుపేరునా అకాడమీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. చదువులలో రాణించి, పాఠశాలలో, వసతిగృహంలో తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించేందుకు పలు సూచనలు చేశారు. పదవ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తానని విద్యార్థులకు చెప్పారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం హెచ్ డబ్ల్యు ఓ, ఆర్ శైలజ, ఆర్ఐ పూర్ణచందర్రావు, వసతి గృహం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మోత్కూరు వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్‌గా విమలవెంకటేశ్వర్లు

- వైస్‌చైర్మెన్‌గా లింగాల నర్సిరెడ్డి
- పాలకవర్గాన్ని నియమిస్తూ గవర్నమెంట్ ఆర్డర్స్

నవతెలంగాణ-గుండాల



మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలక వర్గాన్ని నియమించింది. రెండేండ్ల పదవీకాలంతో కమిటీని నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ, కార్పొరేషన్, మార్కెటింగ్ శాఖ (ఏపీసీ) సెక్రెటరీ ఎం రఘునందన్ రావు ఆదివారం ఆర్డర్స్ జారీ చేశారు. రిజర్వేషన్ల రోస్టర్‌లో భాగంగా ఈసారి మార్కెట్ చైర్మెన్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ అయ్యింది.నూతన చైర్మెన్‌గా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీసీ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, వైస్ చైర్మెన్‌గా అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామానికి చెందిన లింగాల నర్సిరెడ్డి నియామకమయ్యారు. డైరెక్టర్లుగా గుండాల మండలం మరిపడిగకు చెందిన గూడెపు కుమార్, ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన పాశం వినోద, లింగరాజుపల్లికి చెందిన బొడిగె నర్సింహ, మోత్కూరు మండలకేంద్రానికి చెందిన పోచం జగన్నాథం, ఎండి ఖాజా సమీరుద్దీన్, వనం బాలకృష్ణ,పాలడుగుకు చెందిన కొంపెల్లి లలిత, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అడ్డగూడూరు మండలకేంద్రానికి చెందిన బాలెంల విద్యాసాగర్, కోటమర్తికి చెందిన చిత్తలూరి సోమయ్య, ట్రేడర్స్ (వ్యాపారులు) నుంచి సోమ వెంకటేశ్వర్లు, బుస్సా రవి, ఎక్స్ అఫిషియో మెంబర్లుగా సింగిల్ విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, ఏడీఏ, మున్సిపల్ చైర్మన్‌ను ప్రకటించింది. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలు ఉండగా మోత్కూరు,అడ్డగూడూరు మండలాలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పరిధిలో ఉండగా ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు కలిసి సభ్యులను నామినేట్ చేశారు.2023 ఆగస్టు 15తో బీఆర్ఎస్ ప్రభుత్వంలో గత పాలకవర్గం పదవీకాలం ముగియడంతో 14 నెలలుగా మార్కెట్‌కు పాలకవర్గం ఖాళీగా ఉంది.వారం రోజుల్లో కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు తెలిసింది. చైర్మెన్,వైస్‌చైర్మెన్‌తో పాటు డైరెక్టర్లు తమ నిమామకం కోసం కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మిర్యాలగూడలో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు మిర్యాలగూడలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం నిర్వహిస్తునట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడలోని మిల్లర్స్ అసోసియేషన్ భవనం లో ఉదయం 11 గంటలకు సమావేశం జరగనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పి సుదర్శన్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి హాజరవుతునట్లు తెలిపారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించొచ్చు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం, ఖమ్మం పట్టణ కేంద్రంలోని గోకులకృష్ణ ప్రాంగణం ఖమ్మం జిల్లా యాదవ బంధుమిత్రుల ఆత్మీయ సమ్మేళనం (వనభోజన) మహోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఖమ్మంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యాదవ కురుమ కుల సోదరులు డప్పు చప్పుళ్ల మధ్య ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనకు రావాల్సిన వాటా మనకు రావాలి అంటే. ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేమ పథకాలు, రాజకీయ పదవులు, మనం ఐక్యంగా ఉంటే వస్తాయన్నారు. గొల్ల కురుమలు నీతికి నిజాయితీకి మారుపేరుగా ఉన్నారని అన్నారు. తీసుకున్న అప్పును అంతే నిజాయితీగా అప్పజెప్పే జాతి మన గొల్ల కురుమల జాతి అన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఈ కుల గణన ద్వారా మనకు రావాల్సిన ప్రభుత్వం సంక్షేమలతో పాటు అన్ని వాటలు వస్తాయన్నారు. వంద గొర్లల్లో మన గొర్లను గుర్తుపట్టే మేధా శక్తి మన గొల్ల కురుమలకు ఉందన్నారు. ఈ ఖమ్మం జిల్లాలో వచ్చే ఎలక్షన్స్ మన జాతి బిడ్డలకు పదవులు ఇచ్చే విధంగా నేను ఇప్పుడు ఉన్న మంత్రులను కోరుతనన్నారు.

విద్యార్థులు దేశ భవిష్యత్‌లో ప్రతిభావంతులు కావాలి

నవతెలంగాణ-బీబీనగర్

విద్యార్థులు దేశ భవిష్యత్‌లో ప్రతిభావంతులు కావాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నిరూప అన్నారు. ఆదివారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణలో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్స్ వరుస కవాతు, డ్రిల్స్ ప్రదర్శనలు నిర్వహించారు.ఎన్‌సీసీలో విద్యార్థులు సాధించిన విజయాలను పవర్ పాయింట్‌లో ప్రదర్శించారు, ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలు వాలీబాల్, షార్ట్‌పుట్,హ్యాండ్‌బాల్,ఢిగ్‌ఆఫ్ వార్‌లను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ మార్గాన్ని అనుసరించాలని, తద్వారా దేశం యొక్క ఎదుగుదల ,అన్ని రకాలుగా సహకరించాలని, క్రమశిక్షణకు మారుపేరుగా ఈ కళాశాల విద్యార్థులు నిలవాలన్నారు.అన్ని రంగాల్లో ఉన్నతమైన స్థానంలో ఉండాలని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శ్రీలత,ఏ. ప్రతిభ, డాక్టర్ బి.రజిత, అధ్యాపకబృందం, ఫిజికల్ డైరెక్టర్, ఆర్మీ ఏడీఐలు పాల్గొన్నారు

ప్రభుత్వాస్పత్రిని తనిఖీ చేసిన రాష్ట్ర వైద్యాధికారి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర వైద్యాధికారి, హెచ్ఎం, ఎఫ్ డబ్ల్యూ శాఖల ఉమ్మడి జాయింట్ సెక్రెటరీ, ఐషా మస్రత్‌ఖాన్ యాదాద్రి భువనగిరి జిల్లా డీఎంహెచ్ఓ మనోహర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఫార్మసీ, ఫైర్ సంబందిత పనితీరును పరిశీలించారు.ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ రికార్డులను తనిఖీ చేశారు. డయాలసిస్ ,ఆరోగ్యశ్రీ సేవల గురించి అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. కార్పొరేట్ స్థాయిలో,ప్రభుత్వాస్పత్రిలోనూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పారిశుధ్యంతో పాటు రోగులకు ఆహారం అందించే ప్రక్రియలో ఇతరత్రా చర్యలు పాటించాలని సూచించారు.ఆస్పత్రిలో వైద్య పరికరాలు,అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా? అని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్నరాథోడ్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రసాదరావు, డాక్టర్ శిరీష, డాక్టర్ రజని, డాక్టర్ స్వప్నమూర్తి, నర్సింగ్ ఆఫీసర్స్ ఊర్మిళ ,మంజుల, సమీన, ఫార్మాసిస్ట్ మమత,ఆరోగ్యమిత్ర మొగులగాని కాటమయ్య పాల్గొన్నారు.



మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కిష్టయ్య పిలుపునిచ్చారు.ఆదివారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం, కైతాపురం, ధర్మాజీగూడెం గ్రామాలలో సింహగర్జనను విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహిస్తూ,వాల్ పోస్టర్లు,కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలలసింహగర్జనకు మాలలు లక్షలాదిగా తరలి రావాలన్నారు,మాలలంతా ఐక్యతగా, సంఘటితమై కలిసికట్టుగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు.ఎస్సీ జనాభాదామాషా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగవిరుద్ధమని తెలిపారు.అవకాశవాద రాజకీయాల కోసం బీజేపీ ఎస్సీలను విభజించిందని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల లింగస్వామి,నాయకులు యనమల నాగరాజు,తగరం వెంకటేశం,మంత్రి యాదయ్య,వల్లబోతు భాస్కర్,బొంతల రవీందర్,సంగం నర్సింగరావు, వల్లబోతు లక్ష్మయ్య,దౌడీ యాదయ్య,బొంతల యువరాజ్, దౌడీ యాదయ్య వల్లబోతు సురేష్,సంగం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మేడి కృష్ణయ్యకు నివాళులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు మేడి కృష్ణయ్య సతీమణి అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన కప్పల సత్తయ్య , మేడి సుగుణమ్మ అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి మృతదేహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఓదార్చారు. ఆయన వెంట చిట్యాల పీఏసీఎస్ మాజీ చైర్మెన్ నర్రా మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీ శ్రీ బీరప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఖమ్మంలోని బైపాస్ రోడ్డులో గల శ్రీ శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఖమ్మం కురుమ కుల సోదరుల ఆహ్వానం మేరకు శ్రీ బీరప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం కురుమ కుల సోదరులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ కుల సోదరులు ఉద్యోగ, రాజకీయ, ఆర్థికంగా ఎదగాలని ఐక్యమత్యంగా ఉంటే అన్ని సాధ్యం అవుతాయని అన్నారు. బీరప్ప స్వామి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఈషా గ్రామోత్సవ క్రీడలను ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

16వ , ఈశా గ్రామోత్సవం భారతదేశ క్రీడా స్ఫూర్తి సమర్పించు రూరల్ ప్రీమియర్ లీగ్ 2024 సౌత్ ఇండియా లెవెల్, యాదాద్రి భువనగిరి జిల్లా స్పోర్ట్స్ డే కాంపిటేషన్ ను జిల్లా యువజన క్రీడల అధికారి కే. ధనుంజయ ప్రారంభించారు. జిల్లాలోని వివిధ గ్రామల నుండి 16 సవంత్సరాల నుండి 50 సవంత్సరాల వరకు పైబడిన మహిళలు, యువతి యువకులు అందరు ఈ క్రీడ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. త్రో బాల్ 13 గ్రూపులు, వాలీ బాల్ 18 గ్రూపులు, గేమ్స్, ముగ్గుల పోటీ లు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడాస్థలము ఒక్క పండుగ వాతావరణం, రంగుల ముగ్గులతో, పువ్వులు అలంకరించి ఆరట్టి చెట్టు లతో తోరణాలు, పలేటూరి పండుగ వాతావరణము ఏర్పటు చేశారు. ఈశా ఫౌండేషన్ వాలంటీర్లు ఒక్క వారం రోజులుగా ప్రతి గ్రామం తిరిగి త్రోబాల్ యొక్క క్రీడ గురించి మెళకువలు మహిళలకు వివరించి ఒక్క ఉత్తేజ ప్రోత్సాహం నింపి ఈషా ఫౌండేషన్ క్రీడల యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ బాలకృష్ణ, ఈశా ఫౌండేషన్ వాలంటీర్ పవన్, దివ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

నవతెలంగాణ-రాజపేట

రాజపేటకు చెందిన ఎస్‌వీ గ్రూప్స్, బిల్డర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ గురుస్వామి శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఎస్వీ బిల్డర్స్ డెవలపర్స్, పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా భక్తులు, అయ్యప్ప మాల ధారణ స్వాములు అధికంగా పాల్గొన్నారు. ఘట్కేసర్ సమీపంలోని యానంపేట ఎస్. వి. గరుడాద్రి వెంచర్ లో శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాలు బ్రహ్మశ్రీ భార్గవ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగాయి.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నిత్య ధ్యానంతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత,బుద్ధి సూక్ష్మత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వ్యవస్థాపకురాలు దేశిడి ప్రభావతి తెలిపారు.ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవంలో మాట్లాడారు.ఈ సందర్భంగా శాఖాహార ర్యాలీ నిర్వహించారు.కార్తీక వనభోజనాలు నిర్వహించారు.ప్రకృతి సహజంగా ఉండే విశ్వమయ ప్రాణశక్తి పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు.పిరమిడ్ లో కూర్చుని ధ్యానం చేస్తే శరీరంలోని రెండు లక్షల 72 వేల నాడులు శుద్ధి అవుతాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం మాంసం తినడం వల్ల 159 రోగాలు వస్తాయని గుర్తు చేశారు. జంతు వధ చేయడం మహా పాపమని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాఖాహారులుగా మారాలని కోరారు. పిరమిడ్ ధ్యాన మందిరంలో ఉచితంగా ధ్యాన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన ధ్యానులు తమ ధ్యాన అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ప్రతినిధులు దేశిడి నరేందర్‌రెడ్డి,మల్లారెడ్డి, నాగార్జునసాగర్‌లోని తిరుమలనాథ పిరమిడ్ వ్యవస్థాపకుడు సతీష్, చిట్యాల పిరమిడ్ వ్యవస్థాపకుడు కిరణ్ కుమార్‌రెడ్డి, పున్న పాండు,కూకట్‌పల్లి ధ్యాని లక్ష్మి, పద్మాచారి,బాలరాజు గోపాల్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో వైభవంగా లక్ష బిల్వార్చన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని విఐపి పుష్కర్ ఘాట్ గంగా పర్వత వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయము నందు ఆదివారం నాడు లక్ష బిల్వార్చన పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు.తెల్లవారుజామునే ఆలయానికి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్‌రెడ్డి, టీజీ జెన్కో సూపరిండెంట్ ఇంజనీర్ రఘురాం రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రధాన అర్చకులు జూనూతల సుధాకర్ శాస్త్రి అన్ని ఏర్పాట్లు చేశారు. తదనంతరం అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, ఆంజనేయ స్వాములకు, ఆలయానికి విచ్చేసిన అశేష భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

'పెన్నా'కు అనుమతి ఇవ్వొద్దు

- **పరిసర ప్రాంతాల ప్రజల డిమాండ్**

నవతెలంగాణ-దామరచర్ల

గతంలో ఇచ్చిన హామీలు విస్మరించిన పెన్నా సిమెంట్స్ కర్మాగారానికి మైనింగ్ అనుమతులు ఇవ్వొదంటూ పరిసర గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వాటిని పరిష్కరించినాకే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని కోరుతున్నారు. మండలంలోని గణేశ్ పహాడ్ గ్రామం వద్ద 2004లో చాణక్య సిమెంటు పేరుతో ఫ్యాక్టరీని నెలకొల్పారని, కొంతకాలం తరువాత దానికి పెన్నా సిమెంటుగా పేరు మార్చారని తెలిపారు. కాలక్రమంలో ఫ్యాక్టరీ యాజమాన్యం కొందరు పెద్దలను చెప్పుచేతల్లో పెట్టుకొని సిమెంటు పరిశ్రమలను ఫ్యాక్టరీని నడపడం మొదలు పెట్టింది. దింతో ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా పక్కన పెట్టింది. పైగా స్థానిక ప్రజాప్రతినిధులను అక్కున చేర్చుకోవడంతో పాటు వారికే కాంట్రాక్టు పనులను అప్పగించడం జరుగుతుంది. మరి కొందరు పెద్దల బంధువుల కు ఉద్యోగ అవకాశాలు కల్పించి తమ పబ్బం గడుపుకుంటుంది. ఫలితంగా తనిక యువత కు ఉద్యోగాలు అందని ద్రాక్ష గా మారాయి.ఎంతో మంది



ఉద్యోగాల కోసం ఫ్యాక్టరీ చుట్టూ కాళ్ళు అరిగెలా తిరిగినా ఫలితం లేకపోయింది. కూలి పనులు చేసుకుటు ఎంతో మంది దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. ఇటీవల పెన్నా సిమెంటు కర్మాగారాన్ని అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. అంబుజాగా సిమెంట్ గా పేరును మార్పు చేసింది.కాగా పెన్నా సిమెంటు మైనింగ్ లీజు గడువు రెండు సంవత్సరాల క్రితమే ముగిసింది. అయినప్పటికీ అనధికారికంగా మైనింగ్ నిర్వహిస్తూ ఫ్యాక్టరీ ని నడుపుతూ వస్తుంది.పరిసర గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేయడంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తనిఖీలు నిర్వహించి సిమెంటు ఉత్పత్తిని నిలుపుదల చేసింది. అదానీ తన సిమెంటు ఉత్పత్తి సామ ర్థ్యాన్ని పెంచుకునేందుకు సూర్యాపేట జిల్లా శూన్య పహాడ్, దామరచర్ల మండలం గణేశ్ పహాడ్ గ్రామాల వద్ద గల క్వారీల నుండి అదనపు సున్నపురాయి తవ్వకానికి అనుమతులు కోరుతూ పొల్యూ షన్ కంట్రోల్ బోర్డుకు దరఖాస్తు చేసుకుంది. దింతో ఈ నెల 12న ప్రజాభి ప్రాయ సేకరణ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఎట్టి పరిస్థితుల్లో ను మైనింగ్ అనుమతి ఇవ్వొదంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఇచ్చిన హామీలను పూర్తి చేసినాకే మైనింగ్ అనుమతి కోసం రావాలని కోరుతున్నారు. చుట్టుపక్కల అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి అనుకోని వ్యతిరేకత ప్రారంభం కావడంతో పాటు, ప్రజలు కర్మాగారం పర్సనల్ డిపార్ట్మెంట్‌పై పెద్ద ఎత్తున మండిపడుతున్నారు. దింతో యాజమాన్యం ఎలా ముందుకు వెళ్లాలాలి అనే ఆలోచనలో పడింది. దింటికి కొడంగల్ సంఘటన తోడవడంతో అధికారులు ప్రజాభిప్రాయ సేకరణను ఈ నెల 29వ తేదీకి వాయిదా వేశారు.

ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలి

గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు పెన్నా సిమెంట్స్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని పలువురు జిల్లా కలెక్టర్, జిల్లా కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదులు చేశారు. మరి కొందరు కోర్టును కూడా ఆశ్రయించారు.

సర్వే డేటా ఎంట్రీ కీలకం

- **ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని, సర్వే డేటా ఎంట్రీ కీలకమైనదని , ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నమోదు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం ఆయన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్‌లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి పెట్టిందని , అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ డేటా ఎంట్రీ గురించి మాట్లాడుతూ సేకరించిన సర్వే వివరాలను పక్కాగా ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు సరిపడా డేటా ఎంట్రీ ఆపరేటర్లను తీసుకోవడం జరిగిందని, జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లో సర్వే వివరాలు పక్కాగా నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. స్కూల్ లలో,హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశాలు జారీ చేయడం తో పాటు, జిల్లా లో ఉన్న అన్ని హాస్టల్ లో పాఠశాలలో విద్యతో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందేలా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.



నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

- **ఎంఈఓ రవి నాయక్**

నవతెలంగాణ-త్రిపురారం

మండల పరిధిలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్నటువంటి స్టాక్ రిజిస్టర్ ని మెనూ విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో సూచి శుభ్రత పాటించాలని హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. విద్యార్థులు 100 మందికిగాను 68 మంది ఉండడంపై ఆరా తీయగా జలుబు, జ్వరంతో ఇంటికి వెళ్లారని ఉపాధ్యాయునులు తెలిపారు. బియ్యం నా నేతను పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థినులతో మాట్లాడి చదువు యొక్క గొప్పతనం ఏమిటో మీరు తెలుకొని మంచిగా చదువుకుంటే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చునని ఆయన అన్నారు ఇక్కడ జరుగుతున్న వాటర్ పంపు పనులను పరిశీలించి నాణ్యతట్లో రాజీపడేది లేదని ఎన్ఆర్జీఎస్ పనుల్లో భాగంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ కుమారి, ఎమ్మార్వో గాజుల ప్రమీల, ఎస్ఓ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బస్వాపురం రిజర్వాయర్ బాధితులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-భువనగిరి

బస్వాపురం రిజర్వాయర్ బాధితులకు వెంటనే నష్టపరిహారం అందించాలని సీపీఐజిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ మండల సమావేశం వస్తువుల అభిలాష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన బాధితులకు చాలా సంవత్సరాలుగా నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు.వీరి భూములలోనే రిజర్వాయర్ నిర్మించారని అనేక సంవత్సరాలు గడుస్తున్న ఇవ్వాల్సిన నష్టపరిహారం గత ప్రభుత్వ బీఆర్ఎస్ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వకపోవడం రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. భూములు పోయిన ప్రతి రైతుకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పట్టా పాస్బుక్కులు లేకుండా కబ్జాలో ఉన్న అర్హులైన వారి జాబితా ప్రభుత్వమే నిర్ణయించిందన్నారు. వారు అందరూ కబ్జాలో ఉన్నట్టుగా విచారించి నిర్ణయించినారని సుమారు 100 మంది ఉన్నారన్నారు.ఆ జాబితాలో ఉన్న వారందరికీ నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ బాధితులంతా న్యాయం కోసం హైకోర్టులో కేసు వేశారు హైకోర్టు నుండి ఉత్తర్వులు ఉన్నాయి ఇట్టి భూములలో ఎలాంటి పనులు జరగకూడదని ఆదేశాలు ఉన్నాయి అయినప్పటికిని కాంట్రాక్టర్లు దౌర్జన్యం చేసి నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని చెప్పారు. రిజర్వాయర్ పనులు నాణ్యత లేదని ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం పనులు అన్నింటి పైన ఉన్న ఉన్నతాధికారులచే సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.ఈ విషయంలో ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ తరపున రైతులకు నష్టపరిహారం తో పాటు ప్రాజెక్టు లోటుపాట్లు అన్నింటిని వారి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునే విధంగా రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ భువనగిరి మండల కార్యదర్శి మరిపెళ్లి రాములు, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఉడుత రాఘవులు, కౌన్సిల్ సభ్యులు కూరాకుల అబ్బులు నాయకులు శంకర్ పాల్గొన్నారు.